


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 27-12-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 92 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రైతు సంక్షేమంలో భాగంగా

# రుణవిముక్తులను చేస్తాం



- రూ. 24 వేల కోట్ల రుణ మాఫీ
- రైతు ఆత్మహత్యలు తగ్గించాం
- దేశంలో రెండంకెల వృద్ధి సాధించాం
- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి: రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై గత మూడు రోజులుగా శ్వేతపత్రాలు విడుదల చేస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు.. బుధవారం మరో శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. రైతు సంక్షేమంపై విడుదల చేసిన ఈ శ్వేతపత్రంలో రాష్ట్రంలో రైతులు, వ్యవసాయం అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ రైతులను రుణవిముక్తి చేయాలని సంకల్పించామని.. అందుకే అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రూ.24 వేల కోట్ల రుణమాఫీ చేశామని చంద్రబాబు చెప్పారు. ధనిక రాష్ట్రాలు కూడా చేయని విధంగా రూ.1.50లక్షల వరకు రుణాలను మాఫీ చేశామన్నారు. తెదేపా ప్రభుత్వం అధికారంలో వచ్చాక 62 ప్రాజెక్టులు చేపట్టగా వాటిలో 17 పూర్తి చేశామని, మరో 6 ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్నాయన్నారు. తరువాయి 2లో..

# ప్రధాని మోదీతో కేసీఆర్ భేటీ

- విభజన హామీలు నెరవేర్చాలి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలి
- హైకోర్టు ఏర్పాటులో జాప్యం వద్దు
- తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్



దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీతో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ అయ్యారు. బుధవారం సాయంత్రం దిల్లీలోని ప్రధాని నివాసం 7 లోక కళ్యాణ్ మార్గ్ వద్దకు చేరుకున్న కేసీఆర్ మోదీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా రాష్ట్ర విభజన హామీలను మోదీ దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించిన తర్వాత తొలిసారిగా ఆయన దిల్లీ వచ్చారు. సమాఖ్య కూటమి ఏర్పాటులో భాగంగా ఒడిశా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులను కలిసిన కేసీఆర్ సోమవారం రాత్రి దిల్లీ చేరుకున్న విషయం తెలిసిందే. మంగళవారం క్రిస్మస్ సెలవు రోజు కావడంతో ఆయన ఎవరినీ కలవలేదు. ప్రధానమంత్రితో భేటీలో ప్రస్తావించే అంశాలపై ఉన్నతాధికారులతో చర్చించి కసరత్తు చేసినట్టు సమాచారం.

విభజన చట్టంలో పేర్కొన్న కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం, ట్రిపుల్ ఐటీ.. తదితర అంశాలపై ప్రధానికి మరోసారి కేసీఆర్ లేఖలు అందజేయనున్నారు. ప్రత్యేక హైకోర్టు ఏర్పాటులో జాప్యంపై ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్, తెరాస ఎంపీలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానమంత్రితో భేటీలో ఈ అంశాన్ని లేవనెత్తే అవకాశం ఉంది. పోలవరానికి జాతీయ హోదా ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వాలని తెరాస డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఆ విషయాన్ని మోదీ దృష్టికి తరువాయి 2లో..

## అమెరికాలో నల్గొండ విద్యార్థులు మృతి



**మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు..**

హైదరాబాద్: అమెరికాలో జరిగిన అగ్ని ప్రమాదంలో తెలంగాణకు చెందిన ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. తరువాయి 2లో..

## ఉక్కు సంకల్పం నెరవేరింది..



- ప్రజల సహకారానికి ధన్యవాదాలు
- నేడు సీఎం చేతులమీదుగా శంకుస్థాపన
- తెదేపా ఎంపీ సీఎం రమేశ్

అమరావతి: కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే నిర్మిస్తోందని తెదేపా ఎంపీ సీఎం రమేశ్ అన్నారు. తరువాయి 2లో..

## కేసుల పరిష్కారంలో పురోగతి



వార్త 2వ పేజీలో..

# సరస్‌కు విశేష ఆదరణ

### దేశం నలుమూలల నుంచి హాజరైన స్వయం సహాయక సంఘ సభ్యులు
### విశేషంగా ఆదరిస్తున్న విశాఖ వాసులు



విశాఖపట్నం: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానం వేదికగా నిర్వహిస్తున్న అఖిల భారత డ్వాక్రా బజార్‌కు విశాఖ ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. స్వయం సహాయ బృందాల సభ్యులు తయారు చేస్తున్న ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి విశాఖ వాసులు పెద్దసంఖ్యలో తరలి వస్తున్నారు. నాణ్యమైన వస్తువులను సరసమైన ధరలకు అందించడంలో వినియోగదారులు పెద్ద సంఖ్యలో రావడం జరుగుతోంది.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

చిన్నారులతో కలసి గడపడానికి ప్రతీరోజు సాయంత్రం ప్రత్యేక వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. బుధవారం సాయంత్రం కామెడి తరువాయి 7లో..

## వినతులు, విజ్ఞప్తుల మధ్య

# జననేత పాదయాత్ర



వార్త 2వ పేజీలో..




## ఘనంగా సీపీఐ వ్యవస్థాపక దినోత్సవం

విజయవాడ: సీపీఐ 94వ వ్యవస్థాప దినోత్సవ వేడుకలు విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హామీలు అమలు చేయకుండా ఏపీలో మోదీ ఎలా అడుగు పెడతారని ప్రశ్నించారు. ఏపీలో ఏమీ అభివృద్ధి జరగలేదని రామకృష్ణ విమర్శించారు.

## ఏపీ ఎస్సై ప్రాథమిక ఫలితాలు విడుదల

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఎస్సై ప్రాథమిక పరీక్షల ఫలితాలను పోలీస్ నియామక మండలి ఛైర్మన్ కుమార్ విశ్వజిత్ బుధవారం విడుదల చేశారు. ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షలకు 51,926 మంది అర్హత సాధించారని ఆయన తెలిపారు.

గురువారం నుంచి పోలీస్ రిక్రూట్‌మెంట్ వెబ్ సైట్‌లో ఓఎంఆర్ పేపర్స్‌ను అందుబాటులో ఉంచుతామని ఆయన వెల్లడించారు.



# కదులుదాం రండి మనం జన్మభూమికి

## ఏర్పాట్లుపై కలెక్టర్ తలమునకలు



విజయనగరం: వచ్చేనెల 2వ తేదీనుండి 11వ తదేఈ వరకు జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్ తెలిపారు. బుధవారం తన చాంబర్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో, వార్డుల్లో ఇప్పటికే కమిటీలు వేశామన్నారు. నాలుగున్నర ఏళ్ళు చేపట్టిన ప్రగితిపై చర్చలు జరిగాయన్నారు.10రోజుల కార్యక్రమంలో రోజూ ఒక అంశంపై చర్చ ఉంటుందన్నారు. సి.ఎం. సందేశంతో పాటు, ప్రగతి పాంట్లును విడుదల చేస్తామన్నారు. రెండోరోజు గ్రామ అభివృద్ధిపై చర్చ, మూడవ రోజు సామాజిక సంక్షేమం, సాధికారిత, నాల్గవ రోజురైతు సంక్షేమం, ప్రకృతి వ్యవసాయం, ఆహారబద్రత, ఐదవ రోజు సహజవనరులు. నీటిబద్రత, జీవన విధానం, ఆరవరోజు వనరుల అభివృద్ధి, మానవ పరిజ్ఞానం, 7వ రోజు మౌళిక సదుపాయాలు, వసతులు, 8వ రోజు విద్యుత్, 9వ రోజు పరిశ్రమలు, ఉద్యో, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, 10వ రోజు గుడ్ గవర్నర్స్ పై కార్యక్రమాలుంటాయన్నారు. మూడవ విడత గ్రౌండింగ్ మేళా ఈ నెల 28వ తేదీన ఉంటుందన్నారు. దీనిలో పార్వతీపురం నాలుగు అసెంబ్లీ సిగ్మంట్లుకు సాలూరులో మధ్యాహ్నం , విజయనగరం డివిజన్‌లో ఐదు నియోజకవర్గాలకు ఉదయం 10 గంటలకు మేళా నిర్వహిస్తామన్నారు. 11,096 మంది లబ్ధిదారులకు 72.46 కోట్లు విలువైన ఆస్తులు మంజూరు చేస్తామని తెలిపారు. సాలూరులో జె.సి.-2, ఐటిడిఎ.పి.ఓ, సబ్ కలెక్టర్, చీపురుపల్లికి డ్వామా పి.డి., నెల్లిమర్లకు ఎస్సీకార్పరేషన్ డి.డి., విజయనగరానికి ఆర్.డి.ఓ, గజపతినగరానికి బి.సి.కార్పరేషన్ ఇ.డి., ఎస్.కోటకు పశుసంవర్ధకశాఖ జె.డి. ప్రత్యేకాధికారులుగా ఉంటారని తెలిపారు. వాతావరణం చల్లగా ఉన్నందున చర్మవ్యాధుల్వ్యరం రాకుండా డి.ఎం.హెచ్ఓ ప్రజలను అప్రమత్తంగా చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జె.సి.-2 జె.సీతారామారావు, సాంఘీక సంక్షేమశాఖ డి.డి. సునీల్ రాజ్‌కుమార్, బి.సి.కార్పరేషన్ ఇ.డి.,నాగమణి, సి.పి.ఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 29న గోమాతకు ప్రత్యేక పూజలు

విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో ఈ నెల 29వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు మహాలక్ష్మి అమ్మవారి తిరునక్షత్రం ఉత్తరా నక్షత్రాన్ని పురస్కరించుకుని గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని, 30వ తేదీ ఆదివారం నాడు హస్తా నక్షత్రాన్ని పురస్కరించుకొని విజయగణపతికి పంచామృతాభిషేకాలు జరుగుతాయని ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు చదలవాకు అవార్డు ప్రదానం

విజయనగరం: జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 27వ తేదీన సబ్ కలెక్టర్ సమావేశ భవనం, విజయవాడలో 13 జిల్లాలకు రాష్ట్రస్థాయి అవార్డులు బహూకరించడం జరగుతుందని జిల్లా పౌర సరఫరాల అధికారి ఎన్.సుబ్బరాజు తెలిపారు. వినియోగ సేవా సంఘ సభ్యులు చదలవాడ ప్రసాద్, పి.నాగమని జిల్లా నుండి ఎంపికైయ్యారని ఆయన పేర్కొన్నారు. వినియోగదారుల సమాచార కేంద్రం ఏర్పాటు చేసి వారి హక్కుల రక్షణకై కృషి చేసినందుకు ఈ అవార్డును ప్రదానం చేస్తున్నారు.

## 29న శ్రీ క్షేత్రమ్‌లో లక్షతులసి దళార్చన

విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శనకేంద్రం శ్రీ క్షేత్రమ్‌లో కొలువై ఉన్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 29వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు లక్ష తులసి దళార్చన జరగనుందని,ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు ఒక ప్రకటనలో తెలిపారు.

## సింహాచలంలో స్వర్గీయ వంగవీటి మోహనరంగాకు ఘనంగా నివాళులు



సింహాచలం : 72 వ వార్డ్ పరిధి సింహాచలం గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద స్వర్గీయ వంగవీటి మోహనరంగా విగ్రహము వద్ద వివిధ నాయకులూ రంగా అభిమానులు ఘనంగా నివాళ్లు అర్పించారు . స్వర్గీయ వంగవీటి మోహనరంగా స్వర్గస్థులై నేటికీ 30 సంవత్సరాలై నేడు వర్ధంతిని పురష్కరించుకొని వివిధ పార్టీనాయకులు రంగా అభిమానులు విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకొని అయన సేవలను కొనియాడారు అనంతరం రంగా అమర్ రహే జోహార్ రంగా అంటూ నినదించారు ఈ కార్యక్రమంలో కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ కర్రిస్వామి మరియు టీడీపీ నాయకులూ సతివాడ శంకరరావు గుసిడి శంకరరావు కె ఎన్ ఆర్ మూర్తి లక్ష్మీ ఇతర కాపునాయకులు రంగా అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఈ నెల 28న కలక్టరేట్ వద్ద ధర్నాకు తరలిరావాలి



అచ్యుతాపురం : ఉద్యోగ ,ఉపాధ్యాయ ,కార్మిక పెన్షనర్ల సమస్యల సాధనకు సంయుక్త కార్యాచరణ కమిటి (జేఏసీ ) నేతృత్వంలో ఈ నెల 28న కలక్టరేట్ వద్ద నిర్వహించునున్న ధర్నాకు ఉద్యోగ ,ఉపాధ్యాయలు తరలిరావాలని జిల్లా జేఏసీ ప్రతినిధి జి మధు పిలుపునిచ్చారు .బుధవారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో భాగస్వామ్య సంఘాల ప్రతినిధులతో స్థానిక విలేకర్లతో మాట్లాడారు .నాలుగున్నరేళ్లుగా ఉద్యోగ వర్గాల చేస్తున్న ఆందోళనను ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు .ఇప్పటికైనా ముఖ్యమంత్రి చొరవ తీసుకొని సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేసారు .ఈ కార్యక్రమంలో మారిశెట్టి వెంకటప్పారావు ,జి వి ఎల్ రాజు ,మొబిన్ పాతిమాబేగం ,ఎం సరళాదేవి ఉన్నారు .

## ప్రశాంతంగా డి.ఎస్.సి ఆన్‌లైన్ పరీక్షలు



విజయనగరం: జిల్లాలో నాలుగు కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నాయని అందులో 816 మంది అభ్యర్థులు హాజరుకావలసి ఉండగా 778 మంది హాజరైయ్యారని జిల్లా కల్టెర్ హరిజవహర్‌లాల్ తెలిపారు. ఐఫాన్‌లో జరుగుతున్న డి.ఎస్.సి ఆన్‌లైన్ పరీక్షాకేంద్రాన్ని జిల్లా కలెక్టర్. బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ, పరీక్షలు జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. ప్రశాంతంగా పరీక్షలు జరగుతున్నందుకు ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. కేంద్రాల్లో సూపర్ వైజరీ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. వారి పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతున్నాయన్నారు. ఈ పర్యటనలో డి.ఇ.ఓ జి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## 'మొక్క'వోని పట్టుదలతో....



విజయనగరం: మనదీ ఒక బతుకైనా....కుక్కలతో..పందులతో..సహవాసం. మనదీ ఒక బతుకైనా చెత్తకుప్పల మధ్య.... బురదల మధ్య...గోతుల ....గుంతలు దారులు కానీ...సందులో అంటూ చాలారోజులు ప్రశ్నించుకుంటూనే కాలక్షేపం చేసేరువారు. కానీ ఎవరో వస్తారని చూడటం సరికాదుకున్నారు. లేదంటే ఆదారంతా ముళ్ళ కంపలతో...కనీసం జానెడు నీడలేని.....తుప్పలతో...నడకే ఒక నరకంగా గడిపేయం అలవాటైపోయి..దారిని పోయే వారిని సాయం చేయమని చిన్నచిన్న దెబ్బలతో నడిచేవారు. ఇది ఒకనాటి జొన్నవలస గ్రామంలో ఇందిరమ్మ కాలనీ. అక్కడ నుండి రాకోడు పంచాయితీ చెరువు వరకు నరకయాతన. ఏ పురుగు ఎప్పుడు కుడుతుందో..ఏ విషజంతువు కాలిని మెలివేస్తుందో తెలియన భీతావాహమైన నడక. బాటసారులకు సాయం లేనిదే కదలలేని పరిస్థితి. దీనిని గమనించారు. స్థానిక వెలుగు మహిళా సమైఖ్య గ్రూపు, దుర్గా మహిళా పొదుపు సంఘ సభ్యులు . వెంటనే స్పందించారు. ఈ దుస్థితిని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. 1.75 కిలోమీటర్ల రోడ్డు కావాలని చెప్పారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అవెన్యూ ప్లాంటేషను 0.9,0.9,0.9 కొలతలుగా గుంతలు తవ్వారు. 1.5 మీటర్లు పొడుడుగా మొక్కలు ఎంపిక చేసి నాటారు. ఆ గ్రూపులకు 4.15 పైసలు నీరు పోయడానికి ఒక పర్యాయానికి చెల్లించారు. 16రూ.50 పైసలు సంరక్షణకు ఇచ్చారు. 10 కిలోల గెత్తం, వేపపిండి, వర్మి, గమాక్సన్ వేశారు అంతే అనుకున్నదానికంటే మొక్కలు ఏపుగా పెరిగాయి. నేడు ఆ ప్రాంతం పర్యావరణ పరిరక్షణకు ఉదాహరణగా నిలిచింది. నీడనిచ్చే ఆ మొక్కలు చెట్లు అయి సమతూల్యతను కొమ్మల చేతులతో ఊపుతూ చెబుతున్నాయి. పశువులు, మేకలు, ఆ నీడన పేద తీరుతున్నాయి. ప్రతి వర్షపు బిందువు తమ గమ్యాన్ని అక్కడకే ఎంచుకున్నాయి. ఎందరికో బాసటగా..'బాట'గా చూపుతున్నాయి

## రాజ్యాంగ వ్యవస్థను కాంగ్రెస్ పరిరక్షిస్తుంది

### పిసిసి ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి పక్కాల సూరిబాబు

విజయనగరం: రాజ్యాంగ వ్యవవస్థను కాంగ్రెస్ పార్టీ పరిరక్షిస్తుందని అందుకే మూడు రాష్ట్రాల్లో ఓటర్లు తమ తీర్పును పార్టీకి అనుగుణంగా ఇచ్చారని పిసిసి ఆర్గనైజేషన్ ప్రధానకార్యదర్శి పక్కాల సూరిబాబు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన 17 అసంబ్లీ నియోజకవర్గా బూత్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 175 అసంబ్లీ నియోజవర్గాల్లో 25 పార్లమెంటు నియోజక వర్గాల్లో 46 వేల బూత్ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి దానికి ఒక అధ్యక్షుడిని నియమిస్తామన్నారు. ఈ సమావేశానికి పిసిఇ జిల్లా అధ్యక్షులు యడ్ల ఆదిరాజు అధ్యక్షత వహించారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కాగ్రెఎస్ పార్టీతో సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బొంగ భానుమూర్తి, డోల శ్రీనివాస్, కన్న బాబు, సరగడ రమేష్, జమ్ము ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## రైతు సంక్షేమంలో భాగంగా రుణ విముక్తులను చేస్తాం

మిగతా ప్రాజెక్టుల నిర్మాణాలు కొనసాగుతున్నాయని చెప్పారు. పట్టిసీమతో కృష్ణా డెల్టా సస్యశ్యామలమైందని, పట్టిసీమ నీళ్లు శ్రీశైలానికి మళ్లించి అక్కడి నుంచి రాయలసీమకు తీసుకెళ్లామని.. వర్షాలు పడకపోయినా ఇబ్బందిలేని విధంగా చేశామని చెప్పారు.

**రైతు ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయి**

రాష్ట్రంలో ఆక్వా రంగానికి పెద్దపీట వేశామని, ఉద్యాన పంటలను ప్రోత్సహించామని చంద్రబాబు చెప్పారు. దేశంలో రెండంకెల వృద్ధి సాధించిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశే అన్నారు. మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటకలో అత్యధికంగా రైతు ఆత్మహత్యలు నమోదవుతున్నాయని, ఏపీలో ఆత్మహత్యలు గణనీయంగా తగ్గించగలిగామన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో వ్యవసాయానికి రూ.2.52 లక్షల కోట్లు కోట్లు ఖర్చుపెట్టామన్నారు. దేశంలో వ్యవసాయానికి అత్యధికంగా ఖర్చు చేసింది ఏపీ ప్రభుత్వమేనని చెప్పారు. నదుల అనుసంధానంతో గోదావరి నీళ్లు కృష్ణాకు తెచ్చామన్నారు. తక్కువ పెట్టుబడితో రైతులకు ఎక్కువ ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టామని చంద్రబాబు వివరించారు. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితే మిగతా రంగాలూ అభివృద్ధి చెందుతాయని చెప్పారు. దేశంలో ఎక్కడా లేదని విధంగా కౌలు రైతులకు రూ.9,411 కోట్లు ఇచ్చామన్నారు. దీంతో 25లక్షల మంది కౌలురైతులకు మేలు చేకూర్చామని సీఎం తెలిపారు. వ్యవసాయం, ఉద్యానరంగం ఆదాయాల్లో మొదటి మూడు స్థానాల్లో అనంతపురం, చిత్తూరు, కర్నూలు జిల్లాలు ఉన్నాయని చంద్రబాబు వివరించారు.

## ప్రధాని మోదీతో కేసీఆర్ భేటీ

తీసుకెళ్లనున్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలకు రూ. 30 వేల కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ గతంలో సూచించడంతో దీనిపై పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ఆర్థికమంత్రికి విన్నవించినా ప్రయోజనం లేకపోయింది. ఈ పరిణామాల మధ్య జరుగుతున్న ఈ భేటీలో అన్ని అంశాలను ప్రధానితో కేసీఆర్ చర్చించే అవకాశం ఉంది. ఈ భేటీ అనంతరం కేసీఆర్ పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యే అవకాశం ఉంది. ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు నేపథ్యంలో పలువురు ప్రాంతీయ పార్టీల నేతలతోనూ కేసీఆర్ సమావేశమవుతారని సమాచారం.

## ఉక్కు సంకల్పం నెరవేరింది..

విభజన చట్టంలో పేర్కొన్న ఈ అంశాన్ని నెరవేర్చాలంటూ తాను, బీటెక్ రవి చేసిన నిరాహార దీక్షలకు రాష్ట్ర, జిల్లా ప్రజలు మద్దతు తెలిపారని గుర్తు చేసుకున్నారు. పలుమార్లు కేంద్ర ఉక్కు శాఖ మంత్రిని కలిసి విన్నవించినా ఆయన స్పందించలేదని విమర్శించారు. జిల్లా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి సీఎం చంద్రబాబు ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపన చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన ప్రతిపక్ష నేతలూ హాజరవ్వాలని కోరారు. ఉక్కు కర్మాగారం అనంతరం తాను తిరుపతికి వెళ్లి తలనీలాలు సమర్పిస్తానని వ్యాఖ్యానించారు.

గురువారం సీఎం చంద్రబాబు కడప జిల్లాలో పర్యటించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించే ఉక్కు కర్మాగారానికి ఆయన శంకుస్థాపన చేస్తారు. రూ.18వేల కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన ఈ ఉక్కు కర్మాగారానికి నేటి ఉదయం 11గంటలకు మైలవరం మండలం ఎం.కంబాలదిన్నె వద్ద సీఎం శంకుస్థాపన చేయనున్నారు.

## అమెరికాలో నల్గొండ విద్యార్థులు మృతి

కొలిర్‌విలీలోని ఓ ఇంట్లో మంటలు చెలరేగి నలుగురు మృతిచెందారు. వీరిలో నల్గొండ జిల్లా నేరడుగొమ్ము మండలం గుర్రపుతండా గ్రామానికి చెందిన శ్రీనివాస్ నాయక్, సుజాత నాయక్ కుమార్తెలు సాత్విక నాయక్ (16), జ్వాయి నాయక్ (13), కుమారుడు సుహాస్ నాయక్ (14) దుర్మరణం పాలయ్యారు. వీరు చదువుకొనేందుకు అమెరికా వెళ్లినట్లు సమాచారం. స్థానిక కాలమానం ప్రకారం సోమవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. క్రిస్మస్ సందర్భంగా ఇంటికి అలంకరణ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. చిన్నవయసులోనే దేశం కాని దేశంలో ప్రాణాలు కోల్పోవడంతో స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. గుర్రపుతండాకు చెందిన శ్రీనివాస్ నాయక్ గతంలో అమెరికాలో పాస్టర్‌గా పనిచేసి నల్గొండకు వచ్చేశారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు. ఆయన ముగ్గురు పిలల్లు మాత్రం అమెరికాలో ఉంటున్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ఇంటిని అలంకరిస్తుండగా ప్రమాదం జరిగిందని అక్కడి చర్చి ఓ ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో చర్చి నడుపుతున్న మహిళ కారీ క్రౌడెట్ మృతిచెందగా.. ఆమె భర్త డేనియల్ కౌడ్రెట్, చిన్న కొడుకు కోల్ గాయాలతో బయటపడ్డారు.

ప్రమాద సంఘటన తెలుసుకున్న శ్రీనివాస్ నాయక్ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. హుటాహుటిన హైదరాబాద్ నుంచి అమెరికా పయనమయ్యారు. మృతదేహాలను స్వదేశం తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## వినతులు, విజ్ఞప్తుల మధ్య జననేత పాదయాత్ర

### చదువుకోవడానికి సరిపడ పుస్తకాలు లేవన్నా..

### స్కూలు పిల్లల ఆవేదన .. 331వ రోజు ప్రజాసంకల్పయాత్ర ప్రారంభం



శ్రీకాకుళం: ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని.. వారిలో భరోసా నింపేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర శ్రీకాకుళం జిల్లాలో దిగ్విజయంగా కొనసాగుతోంది. జననేత 331వ రోజు పాదయాత్రను బుధవారం పాతపట్నం నియోజకవర్గంలోని మెళియపుట్టి సమీపంలోని చాపర నుంచి ప్రారంభించారు. అక్కడి నుంచి పట్టుపురం, జోడురు క్రాస్, రామచంద్రపురం క్రాస్, జాడుపల్లి, పదనాపురం క్రాస్, ఎస్ జాడుపల్లి క్రాస్ మీదుగా రంగడి ఘటి క్రాస్ వరకు వైఎస్ జగన్ ప్రజాసంకల్పయాత్ర కొనసాగిస్తారు. జననేత ఇప్పటివరకు 3,529.1 కిలోమీటర్లు నడిచారు.

పాదయాత్ర సాగుతున్న మార్గంలో అన్ని వర్గాల ప్రజలు టీడీపీ ప్రభుత్వ హయంలో తాము పడుతున్న కష్టాలను జననేత దృష్టికి తీసుకువస్తున్నారు. వైఎస్ జగన్‌ను కలిసిన వి.భానమ్మ అనే మహిళ ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం నుంచి తనను అకారణంగా తొలగించారని తెలిపారు. అలాగే చాపరకు చెందిన రాజారావు కుటుంబ సభ్యులు జననేతను కలిసి బ్రెయిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న తమ కుమారుడికి చికిత్స చేయించే ఆర్థిక స్థోమత తమ వద్ద లేదని వాపోయారు.

ఉద్యోగ భద్రతల కల్పించాలని కోరుతూ..

ప్రజాసంకల్పయాత్రలో ఉన్న వైఎస్ జగన్‌ను వీఆర్‌ఏలు కలిశారు. ఏపీపీఎస్సీ ద్వారా ఎంపికైన తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని జననేత దృష్టికి తీసుకువచ్చారు. తమకు జీతాలు కూడా సరిగా రావడం లేదని వైఎస్ జగన్‌కు తెలిపారు.

స్కూలు పిల్లల ఆవేదన..

వైఎస్ జగన్‌ను కలిసిన చాపర జడ్పీ స్కూల్ విద్యార్థులు తమకు అరకొరగా పుస్తకాలు పంపిణీ చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని తెలిపారు. ఒక పుస్తకాన్ని ఇద్దరు, ముగ్గురు పంచుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షలు దగ్గర పడుతున్నా పదో తరగతి పుస్తకాలు ఇవ్వడం లేదన్నారు.

## కేసుల పరిష్కారంలో పురోగతి

### నగర పోలీసు కమిషనర్ మహేష్ చంద్ర లడ్డా

విశాఖ క్రైం: నగరంలోని పోలీసు శాఖ అన్ని విభాగాలలో గత ఏడాదికన్నా పురోగతి సాధించిందని, ఇందుకు సిబ్బంది సహాయ సహకారాలు మరువలేనివని, వారి కృషిని అభినందిస్తూ నగర పోలీసు కమిషనర్ మహేష్ చంద్ర లడ్డా పేర్కొన్నారు. నగర పోలీసు కమిషనరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ మాట్లాడుతూ నగరంలో శాంతి భద్రతల అదుపునకు, ట్రాఫిక్ సమస్య నివారణకు పటిష్టమైన చర్యలు తమ శాఖ చేపట్టినట్లు వారు తెలిపారు. గతంలో పోలిస్తే ఈ ఏడాది సాధించిన పురోగతిని గూర్చి వివరించారు. ఈ సంవత్సరంలో కరడుగట్టిన ముఠాను అరెస్టు చేసి వారి నుండి నగదు, ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నమోదైన మిస్సింగ్ కేసులను ఛేదించి ఆచూకీ కనుగొన్నట్లు తెలిపారు. దొంగతనాలకు సంబంధించి రికవరీ సొత్తు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. సంబంధిత బాధితులకు ఈ సొమ్మును అందచేయడం జరిగిందన్నారు. రవాణా రంగంలో పటిష్ట భద్రతలు చేపట్టడంతో ప్రమాదాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిందన్నారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి సంబంధిత వ్యక్తులకు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. చైన్‌స్నాచింగ్‌లు, చిల్లర దొంగతనాలు జరగడానికి కారణమైన చీకటి ప్రాంతాల్లో వీధి లైట్లను ఏర్పాటు చేసి వాటిని కూడా కొంతవరకు తగ్గించడమైనది. రహదారులపై డివైడర్ల ఏర్పాటు వలన నగరంలో కూడా ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. ఈ సమావేశంలో పలువురు పోలీసు సిబ్బంది, ట్రాఫిక్ అధికారులు పాల్గొన్నట్లు నగర పోలీసు కమిషనర్ మహేష్ చంద్ర లడ్డా పేర్కొన్నారు.

# ఆర్.కె.బీచ్ రోడ్, బీచ్ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచండి

- ఆర్.కె.బీచ్ రోడ్‌లో లిట్టరింగ్ లేకుండా చూడాలి
- బీచ్‌ను శుభ్రపరచడానికి మెన్‌ను వినియోగించండి
- స్వచ్ఛత ప్రతిబింబించేలా చర్యలు తీసుకోవాలి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: రామక్రిష్ణ బీచ్ రోడ్, బీచ్ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కోన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా బుధవారం కాళీ మాత టెంపుల్, ఆర్.కె.బీచ్ ప్రాంతాలలో పర్యటించి పలు సూచనలు చేశారు. డిశంబరు 28 నుండి 30వ తేది వరకు రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజుల పాటు విశాఖఉత్సవ్ నిర్వహిస్తున్నందున ఆ ప్రాంతంలో స్వచ్ఛత ప్రతిబింబించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సముద్రంలో కలిసే మురుగుకాల్వను యుజిడికి అనుసంధానించడం ద్వారా పరిశుభ్రతకు చొరవ చూపాలని కోరారు. ఆర్.కె.బీచ్‌లో లిట్టరింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. బీచ్ క్లీనింగ్ మేషిన్ మరమ్మత్తులో ఉన్నందున కార్మికులను వినియోగించి బీచ్ పరిశుభ్రతకు దోహదపడాలని కోరారు. బీచ్ మెట్లకు మరమ్మతులు నిర్వహించాలని, గోడలకు వెల్ల వేయాలని ఆదేశించారు. అవసరమైన చోట బారికేట్లను ఏర్పాటు చేయాలని పేర్కోన్నారు. బీచ్‌లో స్టీల్ మౌంటెడ్ బిన్లను వినియోగించాలని సూచించారు. బీచ్ పరిసరాలలో చెత్త, చెదారాలు లేకుండా చూడాలని కోరారు. విశాఖ ఉత్సవ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నం దున, పర్యాటకులు అధికసంఖ్యలో వస్తున్నందున ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని పేర్కోన్నారు.

పర్యటనలో మూడవ జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఇ.ఇ లు వెంకటి, గణేష్‌కుమార్, ఏసిపి నాయుడు, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అప్పలరాజు, సత్య నారాయణ, శ్యామలరావు, డి.ఇ శ్రీనివాస్, ఏ.ఇ నాయుడు తదితరులు పాల్గోన్నారు.

## 30న జనసేన ఆధ్వర్యంలో ర్యాలీ

కొయ్యూరు : ఈ నెల 30న ఆదివారం జనసేన పార్టీ ర్యాలీ అనంతరం సభ ఏర్పాటు చేస్తున్నట్లు జనసేన మండల నాయకుడు అప్పన్న వెంకటరమణ, సాగిన బుజ్జిబాబులు తెలిపారు. బుధవారం మండలంలో పలు గ్రామాల్లో కార్యకర్తలతో సమావేశమై తర్వాత మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు ఆధ్వర్యంలో మెట్టమొదటిగా పార్టీలోకి వచ్చిన తర్వాత ఆయన మండల పర్యటనకు వస్తుండటంతో కాకరపాడు నుండి ద్విచక్ర వాహన ర్యాలీతో ఆయనకు స్వాగతం పలుకుతామన్నారు. అనంతరం రాజేంద్రపాలెంలో మీటింగ్ ఏర్పాటు చేశామన్నారు.

కావున జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి 30న ర్యాలీ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు గాడి అచ్చిరాజు, ఊట సూరిబాబుతో పాటు కార్యకర్తలు గుండెపు శేషు, ఈ రోజు సూర్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

కొయ్యూరు : రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ సమన్వయకర్త గొడ్డేటి మాధవి ఆరోపించారు. ఈ ఏడాది వర్షాభావం, పెథాయ్ తుపాన్ కారణంగా రైతులు 90శాతం వరకు పంటలు నష్టపోయారని, అయిన ప్రభుత్వం స్పందించలేదని ఆరోపించారు. వరి, రాజుమా, అపరాల రైతులకు కోలుకోలేని దెబ్బతగిలిందని చెప్పారు. మన్యంలో ఆశించిన స్థాయిలో వైద్య సేవలందడం లేదని చెప్పారు. సకాలంలో వైద్యం అందక మారు మూల ప్రాంతాల్లో గిరిజనులు మృత్యువాతపడుతున్నారని తెలిపారు. కొయ్యూరు మండలం యు.చీడిపాలెం పంచాయతీలో రెండు నెలల కిందట ముగ్గురు చిన్నారులు మరణించారని, ఓ మహిళ ప్రసవ సమయంలో బిడ్డను కోల్పోయిందని చెప్పారు.

## ఘనంగా సిపిఐ వ్యవస్థాపక దినోత్సవం

నాతవరం : సిపిఐ 94వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నాతవరంలో సిపిఐ నాయకులు జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల సమితి కార్యదర్శి డి.అజయ్‌కుమార్ మాట్లాడుతూ కులపీడత, వర్గ దోపిడి లేని సమాజం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. సమ సమాజ స్థాపన కోసం కమ్యూనిస్టు పార్టీ నిరంతరంపోరాటం చేస్తుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ పేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ ప్రజాసంక్షేం కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ప్రజల మధ్యలో నిరంతరం ప్రజలతో ఉండి ప్రజల పక్షాన పోరాటం చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఇ.మాణిక్యం, ఇ.అప్పారావు, కె.నాగేశ్వరరావు, పి.కొండబాబు పాల్గొన్నారు.

## అఖిలపక్ష కార్మిక సంఘాల సదస్సు విజయవంతం చేయండి

విశాఖపట్నంః 2018 సెప్టెంబర్ 28న ఢిల్లీలో జరిగిన కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగుల, స్వతంత్ర పారిశ్రామిక ఫెడరేషన్ల జాతీయ సదస్సు 2019 జనవరి 8, 9 తేదీలలో రెండు రోజుల దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చిందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, హెచ్‌ఎంఎస్, ఐఎఫ్‌టియు, టియుసిసి, ఎఐఎఫ్‌టియు, ఎఐయుటియుసి, ఎఐసిసిటియు, యుటియుసి, ఎల్‌పిఎఫ్, వైఎస్ఆర్‌టియు, సేవా మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, టీచర్ల ఫెడరేషన్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లోని యూనియన్లు, బ్యాంకు, ఇన్సూరెన్సు, పోస్టల్, బిఎస్‌ఎన్‌ఎల్, రక్షణ రంగాలలోని ఉద్యోగుల యూనియన్లు సదస్సులో పాల్గొన్నాయి. రాష్ట్రంలోని కార్మికులు, ఉద్యోగులంతా తమ ఉమ్మడి కోర్కెల పరిష్కారం కోసం ఈ సమ్మెలో పాల్గొనాలని, మోడీ మరియు చంద్రబాబు నాయుడు ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని కోరాయి. విశాఖలో సమ్మెను జయప్రదం చేసేందుకు బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద అఖిల పక్ష కార్మిక సంఘాలు, ఉద్యోగ ఫెడరేషన్ల సదస్సు జరిగింది.

ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.మోహన్‌కుమార్, ఎఐటియుసి ఆలిండియా ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ, హెచ్‌ఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.గణపతిరెడి, వైఎస్ఆర్‌టియు జిల్లా నాయకులు వై.మస్తానప్ప, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సన్యాసిరావులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలలో పని చేస్తున్న స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించడానికి మోడీ ప్రభుత్వం నిరాకరించిందని మోడీ ఆదేశానుసారం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఈపథకాలను ప్రైవేటీకరిస్తున్నారని అన్నారు.

సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తిరిగి తీసుకురావాలన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్ల కోర్కెలను బిజెపి, టిడిపి ప్రభుత్వాలు పెడ చెవిన పెట్టాయి. ఇటువంటి ప్రభుత్వాలలో చలనం రావాలంటే సమ్మెను జయప్రదం చేయడం ఒక్కటే మార్గమని వారు తెలిపారు. జియో, ఎయిర్‌టెల్ లాంటి కంపెనీల కోసం తన యాజమాన్యంలోని బిఎస్‌ఎన్‌ఎల్ ప్రయోజనాలను బలిచేసింది.

రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలను, సహకార పరిశ్రమలను ప్రైవేటీకరించి పెట్టుబడిదారులకు అప్పజెప్పి వేలాది మంది ఉద్యోగులను తొలగించిన చరిత్ర టిడిపి ప్రభుత్వానిది. కార్మికులు, రైతులు కలిసి కట్టుగా జనవరి 8,9 తేదీలలో సమ్మెను చేసి ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ప్రతిఘటించాలని కోరుతున్నామన్నారు.

ఈ సమావేశంలో సిఐటియు నగర ప్రధాన కార్యర్శి ఎం.జగ్గునాయుడు, అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు పి.మణి, పి.వెంకటరెడ్డి, ఎస్.అరుణ, ఎస్.జ్యోతీశ్వరరావు, ఎఐటియుసి నాయకులు ఎం.మన్మదరావు, పడాల రమణ, సత్తిబాబు, హెచ్‌ఎంఎస్ నాయకులు జి.అప్పలరాజు, మెడికల్ రిప్స్ నాయకులు చంద్రమౌళి, బ్యాంక్ యూనియన్ నాయకులు రామచంద్రరావు, సుదా, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య పేరి శ్రీనివాస రావు

## న్యాయ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య ఎస్.సుమిత్ర

**వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు**

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వ విద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు ఆచార్య పేరి శ్రీనివాస రావు నియమితులయ్యారు.

బుధవారం సాయంత్రం ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తన కార్యాలయంలో ఆచార్య శ్రీనివాస రావుకు ఉత్తర్వులు అందజేసి అభినందించారు. గురువారం ఉదయం ఆయన పదవీ బాధ్యతలను స్వీకరించనున్నారు. ఆచార్య శ్రీనివాస రావు 1987లో వర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరారు. వార్డెన్‌గా, ప్లేస్‌మెంట్ అధికారిగా, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతిగా, చైర్మన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్‌గా విధులను నిర్వహించారు. ప్రస్తుతం వైస్ ప్రిన్సిపాల్‌గా ఆయన విధులు నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం 11 గంటలకు ఆయన ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో పదవీ బాధ్యతలను స్వీకరించనున్నారు.

ఆచార్య పి.ఎస్ అవధాని పదవీ కాలం ముగియడంతో ఆచార్య పేరి శ్రీనివాస రావు నూతన ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యారు. ఆచార్య శ్రీనివాస రావు మూడు సంవత్సరాలు ఈ పదవిలో కొనసాగుతారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య ఎస్.సుమిత్ర నియమితులయ్యారు. గురువారం సాయంత్రం వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను స్వీకరించారు.

ఆచార్య డి.సూర్య ప్రకాశ రావు పదవీ కాలం ముగియడంతో ఆచార్య సుమిత్ర నూతన ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యారు.

గురువారం ఉదయం ఆమె పదవీ బాధ్యతలు స్వీకరిస్తారు. ప్రస్తుతం ఆచార్య సుమిత్ర మహిళా అధ్యయన కేంద్రం సంచాలకురాలిగా పదవీ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

### చురుగ్గా పారిశుద్య పనులు

రావికమతం : రావికమతంలో పారిశుద్య పనులు చురుగ్గా జరుగుతున్నాయి. స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా వీధుల్లో పేరుకుపోయిన చెత్త కుప్పలను యంత్రాల సహాయంతో తొలగించి గ్రామ శివారులో పారబోస్తున్నారు.

అలాగే గెంజి వారి కల్యాణ మండపం, అంగన్వాడీ కేంద్రాలు, ఆర్టీసి కాంప్లెక్స్, కింతలి వెళ్లే రోడ్డులోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద, హైస్కూల్ వద్ద పేరుకుపోయిన చెత్త కుప్పలను కూడా తొలగించారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భవ దినోత్సవం

కొయ్యూరు : మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆవిర్భవ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. బుధవారం మండల కేంద్రం రాజేంద్రపాలెంలో ప్రధాన రహదారి సమీపంలో సిపిఐ పార్టీ స్థూపం వద్ద జెండా ఎగురవేసి వందనం చేసిన కమ్యూనిస్టులు, పేద, బడుగు, బలహీన వర్గాల కోసం పని చేసే పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఇరువాడ దేముడు, సిపిఐ జిల్లా నాయకులు పొట్టిక సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపిపి దివానం, నేతలు సత్తిబాబు, గండేపల్లి నూకరాజు, గోకిరి చిన్నారావు పాల్గొన్నారు.

# కేంద్రం దృష్టికి డాక్‌యార్డ్ ఉద్యోగుల సమస్యలు

- మెడికల్, గ్రాడ్యూటీ పే సమస్యలు పరిష్కరిస్తాం
- అనకాపల్లి పార్లమెంటు సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : నేవల్ డాక్‌యార్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు తమవంతు కృషిచేయడం జరుగుతుందని అనకాపల్లి పార్లమెంటు సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు హామి ఇచ్చారు. ఈ మేరకు బుధవారం నేవల్ డాక్‌యార్డ్ ఉద్యోగులు (కెటిబి అసోసియేషన్) యం.పి. అవంతిని, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబును కలిసి పలు సమస్యలను తెలియజేయడం జరిగింది. ప్రధానంగా డాక్‌యార్డ్ ఉద్యోగులకు ఇటీవల కాలంలో మెడికల్ రీయంబర్స్‌మెంటు అంతంత మాత్రంగానే వుందని వివరించారు. ఎవరైనా అనారోగ్యంతో ఆసుపత్రికి వెళితే గతంలో పూర్తిస్థాయి వైద్యం అందించేవారని, ఇప్పుడు మాత్రం ప్రాథమిక చికిత్సలకే పరిమితం చేశారన్నారు. గతంలో మాదిరిగానే ఉద్యోగులకు పూర్తిస్థాయి వైద్యం అందించాలని వీరు కోరారు. దీనితోపాటు గ్రాడ్యూటీ చెల్లింపుల్లో కూడా హెచ్చు తగ్గులు వుంటున్నాయని కాబట్టి కీలకమైన ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. డాక్‌యార్డ్ సంఘం గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో ఆయా సమస్యలను ఉద్యోగులు అవంతి, పంచకర్ల దృష్టికి తీసుకువెళ్లారు. ఉద్యోగుల సమస్యలపై యం.పి. అవంతి సానుకూలంగా స్పందించారు. కేంద్రం దృష్టికి ఆయా సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు. కాకానినగర్‌లో నిర్మిస్తున్న సంఘం నూతన భవన నిర్మాణానికి ఆ్మ వంతు చేయూతనందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అవంతి, పంచకర్లను ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. డాక్‌యార్డ్ కెటిబి అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల చిరంజీవి, కార్యదర్శి భాస్కరరావు, ఇతర సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైజాగ్ మెట్రో రైలు పనులు వేగవంతం

| | |
|---|---|
| 3 కారిడార్లు - 42.55 కిలోమీటర్లు పొడవు | టెండర్ల స్వీకరణ ఆఖరు తేదీ జనవరి 21, 2019 |
| ప్రాజెక్టు అంచనా వ్యయం 8300 కోట్ల రూపాయలు. | పటణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కరికాల వలవన్ |

వియంఆర్డిఏ: విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు పనులు వేగవంతం అవుతున్నాయని పటణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కరికాల వలవన్ తెలిపారు. బుధవారం వియంఆర్డిఏ కార్యాలయంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జీవీఎంసీ కమిషనర్ల తో సమావేశం నిర్వహించారు. విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు శాసన సభ్యులు విష్ణు కుమార్ రాజు, గణబాబు, వాసుపల్లి గణేశ్‌లు హాజరైనారు . వీరికి మెట్రో రైలు ప్రాజెక్టు ల పై ముక్క్య కార్యదర్శి కరికాల వలవన్ విశాఖ మెట్రో ప్రాజెక్టు ఎండి ఎం.పి .రామకృష్ణ రెడ్డి ప్పి ద్వారా వివరించారు . ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ మెట్రో రైలు 38 స్టేషన్లతో, 42.55 కి.మీ.ల పొడవు కలిగి 3 కారిడార్లతో వుంటుందని తెలిపారు .కొమ్మాది నుండి గాజువాక వరకు 30.8 కి మీ.లు , గురుద్వారా నుండి పాత పోస్ట్ ఆఫీసు వరకు 5.25 కి. మీ లు ,తాటిచెట్లపాలెం నుండి చినవాల్తేరు వరకు 6.50 కి.మీ.లు వరకు చేపట్టడం జరుగుతుందని తెలిపారు . ప్రాజెక్టుల అంచనా వ్యయం 8300 కోట్ల రూపాయాలని ఇందులో సివిల్ ఇన్ఫ్రా కోసం 51 శాతం, నాన్ సివిల్ ఇన్ఫ్రా కోసం 49 శాతం నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు . ఈ మెట్రో రైలు ప్రాజెక్టు ప్రపంచం లోనే ప్రభుత్వ ప్రైవేట్ భగస్వామ్యం తో చేపడుతున్న అతి పెద్ద ప్రాజెక్టని అన్నారు. ప్రాజెక్టుకు అవసరమైన భూములను సేకరించడం జరుగుతుందని, అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ కు 250 ఎకరాల ప్రభుత్వ భూములను ఉచితంగా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ 250 ఎకరాల్లో వాణిజ్య, నివాస సముదాయాలను, మాల్స్ ను, ఐ టి సెజ్ లను అభివృద్ధి చేయడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకొని 20 యేళ్ళ లో చెల్లించేలా ప్రతిపాదించడం జరిగిందని, మెట్రో రైల్ ప్రాజెక్టుకు 5గురు బిల్డర్లను షార్ట్ లిస్ట్ చేయడం జరిగిందని, జనవరి 21 లోగా టెండెర్లనుపూర్తి చేసి 2019 ఫిబ్రవరి నెలాఖరుకల్లా శంకుస్థాపనకు, 2023 నాటికి ప్రారంభించేలా చూస్తామన్నారు. అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ ఏం.డి ఏం.పి రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ వైజాగ్ మెట్రో రైలుకు అవసరమైన భూములకు సంబంధించి 92.4 శాతం వరకు ప్రభుత్వ భూములేనని , భూ సమస్య లేదని అన్నారు. రైల్వే శాఖ నుండి అనుమతులు లభించా యని, జాతీయ రహదారుల నుండి ఎన్.ఓ.సి రావాలని తెలిపారు. మెట్రో రైల్ కోసం 2 డిపోలను ప్రతిపాదించామని, ఎయిర్పోర్టు కు దగ్గరగా విశాఖ పోర్ట్ ట్రస్ట్ వారు ఒక డిపో కోసం స్థలం కేటాయిస్తున్నారని, 2వ డిపో కోసం హనుమంతువాక వద్ద రెవెన్యూ అధికారులను సంప్రదించామని అన్నారు . శాసన సభ్యులు విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ వైజాగ్ మెట్రో రైలును ఆనందపురం వరకు పెంచాలని కోరారు.

అనేక ఇంజనీరింగ్ విద్యార్థులకే కాక, ఇటీవల ప్రభుత్వం అందరకి గృహాల పథకం క్రింద విశాఖపట్నం అర్బన్ నియోజకవర్గాలకు మధురవాడ, కొమ్మాది ప్రాంతాలలో గృహాల కేటాయించినందున వారికి కూడా ఉపయోగ పడేలా చూడాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ శాసన సభ్యుల ప్రతిపాదనను ,గ్రీన్ఫీల్డ్ ఎయిర్పోర్టు, 6 లైన్ల రహదారులను దృస్తీలో ఉంచుకొని ప్రభుత్వ పరిధి లో మరోసారి పరిశీలించాలని ఏ ఏం ఆర్ సి ఏం.డి ని కోరారు.

## బి.ర్.టి.ఎస్. కారిడార్ లో త్వరలో ఎలెక్ట్రికల్ బస్సులను నడుపుతాం

**జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్**

విశాఖపట్నం : బి.ఆర్.టి.ఎస్. కారిడార్ లో త్వరలో ఎలెక్ట్రికల్ బస్సులను నడుపుతామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం వి.ఎం.ఆర్.డి.ఏ కార్యలయంలో జరిగిన సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ సింహాచలం కారిడార్, పెందుర్తి కారిడార్ ల కోసం 453 కోట్లను ఖర్చు చేస్తామన్నారు. సింహాచలం వద్ద టైటిల్ సమస్య కారణంగా 2 కిలో మీటర్ల మేర పనులు నిలిచిపోయాని, ఆ సమస్యలను పరిష్కరించి త్వరలో పనులు పూర్తి చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బి.ఆర్.టి.ఎస్. కారిడార్ లో 100 శాతం ఎలెక్ట్రికల్ బసులు నడుపుతామన్నారు . ప్రైవేట్ సంస్థ 150 కోట్లతో 58 ఎలెక్ట్రికల్ బసు లను కొనుగోలు చేస్తుందని తెలిపారు . బి.ఆర్.టి.ఎస్. నిర్వహణలో ప్రారంభ సమస్యలను అధిగమించేందుకు స్పెషల్ పర్పస్ వెహికల్ కు ప్రభుత్వం ఆర్థికంగా కొంత సహకరిస్తుందని తెలిపారు. బి.ఆర్.టి.ఎస్. కారిడార్ల మెరుగునకు మరో 100 కోట్లు అవసరమవుతాయని తెలిపారు. ఈ నిధులతో ఎలక్ట్రికల్ ఛార్జింగ్ స్టేషన్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లు, అండర్ గ్రౌండ్ క్రస్సింగులు నిర్మిస్తామనితెలిపారు వచ్చే నాలుగైదు నెలల్లో నడుపుతున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు హరిబాబు, శాసన సభ్యులు గనబాంబు, వాసుపల్లి గణేశ్, వి.ఏం.ఆర్.డి.ఏ, జీవీఎంసీ కమిష్నర్లు బసంత్ కుమార్, హరినారాయణ్ తదితరులుయ్ పాల్గొన్నారు.

## వినియోగదారుల ఉద్యమనేత కాండ్రేగులకు ప్రభుత్వ పురస్కారం



విశాఖపట్నం : వినియోగదారుల రక్షణ చట్టం అమలు, ప్రజలకు అవగాహన కల్పిస్తూ ... విశిష్ట సేవలందిస్తున్న వినియోగదారుల ఉద్యమకర్త కాండ్రేగుల వెంకటరమణకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డును ప్రకటించింది. ఈ పురస్కారాన్ని గురువారం విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో జరగనున్న జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకలలో ఆయన అందుకోనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తరుపున రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాలు శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

నగదు చెల్లించి వస్తువులు కొనుగోలు చేయడం లేదా సేవలు పొందడంలో మోసాలకు గురికాకుండా ఉండే విధివిధానాలు గురించి దాదాపు మూడు దశాబ్దాలుగా వెంకటరమణ వినియోగదారుల ఉద్యమ వ్యాప్తికి విశేషంగా కృషి చేస్తున్నందుకుగాను ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది.

ప్రస్తుతం వెంకటరమణ పబ్లిక్ ఫోరం రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా, రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి సలహా కమిటీ సభ్యునిగా, రాష్ట్ర, జిల్లా విజిలెన్స్ కమిటీ (పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు) సభ్యునిగా, జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షునిగా, సమాచార హక్కు చట్టం అమలు, పర్యవేక్షణ జిల్లా కమిటీ సభ్యునిగా, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యునిగా, జిల్లా వినియోగదారుల పరిరక్షణ మండలి సభ్యునిగా, డివిజనల్ రైల్ యూజర్స్ కన్సల్టేటివ్ సభ్యునిగా వ్యవహరిస్తున్నారు. వినియోగదారుల రక్షణ చట్టం, సమాచార హక్కు చట్టంకు సంబంధించి సేవలందించినందుకుగాను రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఇంతవరకు 33 పర్యాయాలు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల నుంచి వెంకటరమణకు ఉత్తమ పురస్కారాలు లభించాయి.

## ఘనంగా సిపిఐ వ్యవస్థాపక దినోత్సవం

నర్సీపట్నంః నర్సీపట్నంలో బుధవారం సిపిఐ 94వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సిపిఐ నాయకులు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా సిపిఐ నాయకులు శ్రీరామ్మూర్తి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల తరపున పోరాడే పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. కమ్యూనిస్టు పార్టీ పేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ ప్రజాసంక్షేం కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు రామయ్యమ్మ, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

### గెజిటెడ్ హోదాపై హర్షం

రోలుగుంటః జిల్లా పరిషత్, మండల పరిషత్ కార్యాలయాల్లో పని చేస్తున్న సూపరిండెంటెంట్లకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లగా(ఏఓ) గెజిటెడ్ హోదా కల్పించడం పట్ల ఏపిపిఆర్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.సీతారామరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. గెజిటెడ్ హోదా సాధనకు మూడేళ్ల ఉద్యమం చేపట్టామని, ప్రభుత్వం ఎట్టకేలకు స్పందించి హోదా కల్పించిందన్నారు.

విజయభాను

సంపాదకీయం

# అమెరికాకు ఆఫ్ఘన్ గండం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆఫ్ఘనిస్థాన్ నుంచి ఏడు వేల అమెరికా సైనికులను వెనక్కి రప్పిస్తున్నట్లు ప్రకటించిన వెంటనే, దానికి నిరసనగా అధ్యక్ష పదవి తర్వాత అతి కీలక పదవిగా భావించే రక్షణమంత్రి జిమ్ మిట్టిస్ రాజీనామా చేయ టం సంచలనమైంది. ఆఫ్ఘనిస్థాన్‌తో పాటు, సిరియా నుంచి కూడా అమెరికా తన సేనలను ఉప సంహరించుకోవటం పెద్ద వ్యూహాత్మక తప్పిదమని కూడా మిట్టిస్ ట్రంప్ నిర్ణయాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. ఇన్నేండ్లుగా ఏ లక్ష్యం కోసం ఆఫ్ఘన్‌లో త్యాగాలు చేశామో అవేమీ నెరవేరకుండా అర్థంతరంగా సేనలను వెనక్కి పిలిస్తే అక్కడి ప్రజల భద్రత, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రమాదం లో పడ్డట్లేనని ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. అసలు లక్ష్యం నెరవేరకుండా సేనల తొలిగిం పు బాధ్యతారాహిత్యమని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్ నిర్ణయాలతో విభేదించి పదవులకు రాజీనామా చేసిన వారూ, పదవుల నుంచి తప్పుకు న్న వారి సంఖ్య పదుల సంఖ్యకు చేరింది. రాజీనామా చేసిన వారిలో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు, అధ్యక్ష భవనం ముఖ్య కార్యనిర్వాహణాధికారి, వైట్‌హౌజ్ ప్రజాసంబంధాల డైరెక్టర్, ప్రజారోగ్య, మానవ వనరుల సెక్రటరీ, సీఐఏ డిప్యూటీ డైరెక్టర్ లాంటి కీలక బాధ్యతలు నిర్వహించే వారంతా ట్రంప్ కింద పనిచేయజాలమని పదవుల నుంచి తప్పుకున్నారు. అమెరి కా చరిత్రలో ఏ అధ్యక్షుని కాలంలో జరుగనివిధంగా ట్రంప్ కాలంలో రాజీనామాల పర్వం కొనసాగటం గమనార్హం.

సెప్టెంబర్ 11 దాడుల తర్వాత అల్‌ఖైదాపై యుద్ధం పేరిట అమెరికా ఆఫ్ఘనిస్థాన్‌లో అడుగు పెట్టటమే పెద్ద ఉచ్చులో పడ్డట్లయ్యింది. వరల్డ్ ట్రేడ్ టవర్స్‌పై అల్‌ఖైదా టెర్రరిస్టులు చేసిన దాడిని సీరియస్‌గా తీసుకున్న అమెరికా ఆదరా బాదరా యుద్ధం ఉచ్చులోకి దిగింది. ఎలాంటి ముందస్తు వ్యూహరచనలు, చారిత్రక, భౌగోళి క అంశాల పరిశీలన, అధ్యయనం లేకుండానే ఆఫ్ఘనిస్థాన్‌లో అల్‌ఖైదాను అంతం చేస్తానని నాటి బుష్ ప్రభుత్వం అడుగుపెట్టింది.ఆ తర్వా త వచ్చిన అధ్యక్షులంతా ఒకరి తర్వాత ఒకరు ఆఫ్ఘన్‌లో సేనలను పెంచుతూ సుదీర్ఘ యుద్ధం లో కూరుకుపోయారు. చరిత్రలో అమె రికా చేసిన సుదీర్ఘ యుద్ధాల్లో వియెత్నాం తర్వాత రెండవ దీర్ఘకాలిక యుద్ధం ఆఫ్ఘన్ వార్. ఆఫ్ఘన్ భూభాగంలో వివిధ భాషా సంస్క ృతులు కలిగి న 14 జాతులున్నాయి. వారందరి ఆమోదనీ యత లేకుండా ఒక పస్థూన్ తెగ అండదండ లతో అడుగుపెట్టిన అమెరికా, నాటో కూటమి సేనలు అడుగడుగునా తాలిబన్ల ప్రతిఘటనతో తల్లడిల్లుతున్నాయి. ఇప్పటికి ఒక్క అమెరికా సైనికులే అధికారిక లెక్కల ప్రకా రం 2,400 మంది ప్రాణాలు కోల్పోయారు. నాటో కూటమిలో భాగస్వామ్య దేశాలుగా ఉన్న నలభై దేశాల సేనలు ఎంతమంది చనిపోయారో ఊహకు అందనిదే. నిజానికి 2001లో ఆఫ్ఘన్‌లో అమెరికా సేనలు అడుగుపెట్టిన నాడు అమెరికా సేనలు పెద్ద పొరపాటు చేశాయి. ఒసామా బిన్‌లాడెన్, ముల్లా ఒమర్‌లను అరెస్టు చేయటానికి అవకాశమున్నా పట్టించుకోకుండా, వారు తోరాబోరా పర్వతాల గుండా పాక్‌కు పరారయ్యేందుకు వీలు కల్పించారు. పర్వత ప్రాంతాల్లో వారిని వేటాడే క్రమం లో సైనికులను పెద్ద సంఖ్యలో బలిపెట్టవలసి వస్తుందనే భయమే నేటి దుస్థితికి కారణమని చెప్పకతప్పదు. అది మొదలు సరిగ్గా పదేండ్ల తర్వాత పాకిస్థాన్‌లో బిన్‌లాడెన్ దొరికి హతమైన విషయమొక్కటే అమెరికాకు చెప్పుకోవటానికి మిగిలిన సం తోషకరమైన విషయం, విజయం. పదిహేడేండ్లుగా సాగుతున్న ఆఫ్ఘనిస్థాన్ యుద్ధం ఖర్చు నానాటికీ తడిసి మోపెడవుతున్నది. దీనిపట్ల కూడా అమెరికన్ సెనెట్‌లో అధికార, ప్రతిపక్షపార్టీలు కూడా నిరసన గళాన్ని విప్పుతు న్నాయి. మరోవైపు స్థానిక ప్రజల సహకారం అందక తీవ్ర ప్రతికూల పరిస్థితుల్లో అమెరికన్ సైనికులు ప్రాణాలను బలిపెట్టాల్సి రావటం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఈ పరిస్థితుల్లోనే తొందరపడి ఆఫ్ఘన్ యుద్ధ ఉచ్చులో చిక్కిన అమెరికా వ్యూహాత్మకంగా యుద్ధ భూమి నుంచి తప్పుకుంటున్నది. దీనిలో భాగంగానే నాటో దేశాలు ఎంతగా వ్యతిరేకిస్తున్నా ట్రంప్ సేనల ఉపసంహరణకు నిర్ణయం తీసుకున్నాడని అర్థమవుతున్నది. అయితే ఆఫ్ఘనిస్థాన్‌లో ప్రజాస్వామ్యాన్ని పాదుకొల్పటం, ప్రజా స్వేచ్ఛకు ప్రాణం పోయటం కోసమే ఇన్నాళ్లూ చెబుతూ వచ్చిన అమెరికా అవి నెరవేరకుండానే వెనక్కి తిరుగటం నాటో దేశాలు కూడా తప్పుపడుతు న్నాయి. ముఖ్యంగా ఇంగ్లండ్, రష్యా, చైనా, భారత్, పాకిస్థాన్ లాంటి దేశాల నిర్ణయాత్మక భాగస్వామ్యంతో సేనల ఉపసంహరణ జరిగితే అందరికీ శ్రేయస్కరం.

# ట్యాంక్‌బండ్‌ను అందంగా తీర్చిదిద్దాలి

**- అధికారుల సమన్వయంతో పనులు వేగవంతం**

**- పిఆర్, ఆర్అండ్‌బి, మున్సిపాలిటీ పనులపై సమీక్ష - మంత్రి సిహెచ్.అయ్యన్నపాత్రుడు**



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం : నర్సీపట్నంలోని పెద్ద చెరువు పక్కన నిర్మిస్తున్న ట్యాంక్ బండ్ పార్కును సుందరంగా తీర్చి దిద్దాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అధికారులను ఆదేశించారు. బుధవారం ఎంపి డిఒ కార్యాలయంలో ఆయన ఆర్‌డిఒ, పుర పాలక సంఘం, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో పురోగతిలో ఉన్న వివిధ అభివృద్ధి పనులను గురించి క్షుణ్ణంగా సమీక్షించారు. ట్యాంక్ బండ్ పను లను వేగంగా పూర్తి చేయాలన్నారు. పార్కులో మహాత్మా గాంధీ, బుద్ధుడు, ఎన్‌టి.రామారావు, అల్లూరి సీతారామరాజు, బిఆర్. అంబేద్కర్, వివేకానందుడు విగ్రహాలను ఏర్పాటు చేయాలని, అదే విధంగా ఏనుగు బమ్మను లేళ్లబమ్మలను కూడా పెట్టాలన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో విశాఖ నగరంలో ఉన్న ప్రఖ్యాత శిల్ప, ఫైన్ ఆర్ట్స్ కళాకారులతో తాను మాట్లాడానని అందులో ముగ్గురి చేత విగ్రహాలను రూపొందించాలన్నారు. సందర్శకులు కూర్చునేందుకు వీలుగా పచ్చగడ్డి, పూల మొక్కలు వేయాలన్నారు. మరుగుదొడ్లను నిర్మించాలని, ఆరు చిన్న చిన్న దుకాణాలను కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో చేపట్టిన రోడ్లు, కమ్యూనిటీ భవనాలు, కళ్యాణ మండపాలు వేగంగా పూర్తి చేయాలన్నారు. పనులకు ఏమైనా ఆటంకాలు వచ్చినట్లయితే స్థానిక సమస్యలను రెవిన్యూ డివిజనల్ అధికారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలన్నారు. నిర్మాణం సాధ్యం కానీ పనుల విషయంలో లోతుగా సమీక్షిం చాలన్నారు. వీలుకాని పక్షంలో సదరు నిధులను వేరొక పనికి వినియోగిస్తామని తెలిపారు. వెంకటేశ్వరగుడి నుండి కొత్తవీధి ద్వారా పెద్దబడ్డేపల్లికి వేసే రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఆక్రమణల తొలగింపు విషయంలో ఆర్డీవో సలహాతో అవసరమైతే పోలీసు సహాయం తీసుకోవాలన్నారు. నిధులు చేతిలో ఉండగా సమన్వయలోపంతో పనులు మందకొడిగా జరగ రాదన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తక్షణం తన ద అష్టికి తీసుకురావాలన్నారు. బంతు వీధి డ్రైన్, బలిఘట్టం ఎస్సీ కాలనీలో రోడ్డు నిర్మాణం, సాలికమల్లవరం- వెంకటాపురం రోడ్డు నిర్మాణం గురించి సమీక్షించారు. పట్నంలో ఇంకా నిర్మించవలసిన రోడ్లను గూర్చి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. నియోజకవర్గానికి 430 గోకులాలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి వి.విశ్వేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, ఆర్‌అండ్‌బి ఈఈ గోపినాథ్, డిఈ వేణుగోపాల్ రావు, పంచాయతీరాజ్ డిఇ సత్యం నాయుడు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# జనంలోకి జనసేన జనబాట



యలమంచిలి : రాంబిల్లి మండలం, కొత్తపేట గ్రామంలోని జనబాట కార్యక్రమం జరిగింది. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలతో, యలమంచిలి నియోజకవర్గ నాయకులు సుందరపు విజయ్‌కుమార్ నాయకరత్వంతో ప్రజలలోకి జనబాట అనే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ ఇంటింటికి తిరిగి జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాసు అని ప్రజారం చేశారు, అలాగే జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి రేషన్ కార్డు దారికి రూ. 3500 నగదు బదిలి చేస్తామని చెప్పడం జరిగింది. అలాగే మహిళలకు ఉచితంగా గ్యాస్ ఇస్తామని చెప్పారు. ఈ నియోజకవర్గాంలోని ప్రజలకు ఏ ఆపద వచ్చినా సుందరపు విజయ్‌కుమార్ మీ కుటుంబం లోని మీ పెద్ద కొడుకుల ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రతి ఒక్కరికి జనసేన సిద్ధాంతాలను మరియు ప్రజలు సమస్యలను తెలుసుకోవడం. ఈ కార్య క్రమంలో లవుడు లోవరాజు, మరియు కొత్తపేట గ్రామ నాయకలు ఏ. రాజబాబు, డి.ఎల్. రామేష్, పి. అదిరెడ్డి, పి. మలేష్, రాంబిల్లి మండల నాయకులు ఉరిటి నానాజీ, పప్పల దోర, నానేపల్లి సన్యాసిరావు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి గారూ మీకిది తగునా

## సామాన్యులను ఇబ్బంది పెట్టడం పై జనసేన సీతారాం ఆగ్రహం



అనకాపల్లి : అనకాపల్లి లో ఈ నెల 28 వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్భంగా అధికారులు అనవసర జులుం ప్రదర్శించి సామాన్యులను ఇబ్బంది పెట్టడం పై జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ స్టేడియంలో సభ జరగనున్న నేపథ్యంలో జీవనోపాధి కోసం పేదలు ఏర్పాటు చేసుకున్న చిన్న చిన్న షెడ్లను తొలగించడం అత్యంత దుర్మార్గమన్నారు. శ్రీ గౌరీ పరమేశ్వరి ట్యాక్సీ స్టాండ్ ను ఈ మాదిరిగానే తొలగించడంతో డ్రైవర్లు సీతారాంను కలిసి వారి గోడు వినిపించారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన వారిని ఓదార్చి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ట్యాక్సీ స్టాండ్ నిమిత్తం అసోసియేషన్ మున్సిపాలిటీకి పన్ను కూడా ఎప్పటికప్పుడు చెల్లిస్తోందన్నారు. అయినా ఈ దుర్మార్గం ఏమిటని ప్రశ్నించారు. ఎక్కడైనా ముఖ్యమంత్రి వస్తే మేలు జరుగు తుందని, కానీ ఇక్కడ మాత్రం అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు షెడ్డు పునరుద్ధరణకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.



కవి సమయం

# దుష్టులకు దూరంగా వుండవలెను

దుష్టులతో స్నేహం చేస్తే మనకూ అదే విధమైన పేరు వస్తుంది. మీరు మంచివారయినా మీ సావాసగాళ్ళు చెడ్డవారైతే మిమ్మల్ని కూడా చెడ్డవారిగానే ఈ లోకం పరిగణిస్తుంది. తాడిచెట్టు క్రింద కూర్చుని పాలు త్రాగినా కల్లు తాగుతున్నాడనే అంటారు. అంటే దుష్టుల ఛాయకు అంత చెడ్డపేరు వుందన్నమాట. చెడ్డవారితో స్నేహం మొదలు బాగానే వుంటుంది. కానీ చివరకు వ్యసనాలను, అనేకమైన ఇతర దుర్గణాలనూ నేర్పిస్తుంది. కాబట్టి చెడ్డవారికి దూరంగా వుండటం మంచిది. ఈ విషయాన్ని ఓ వేమన పద్యం ద్వారా విందాం.

'కానివానితోడు గలసి మెలుగుచున్న  
గానివానివలెనె కాంతురవని  
తాడిక్రిందుబాలు త్రాగిన చందమౌ  
విశ్వదాభిరామ వినురవేమ'

... రచయిత

వడ్లమాని అన్నపూర్ణ

# పంచాంగం

| మాసం : మార్గశిర; తిథి : పంచమి మ.1.18; మఖ సా.15.06; ఉ.శే.వ.7.24వ రా.వ.12.35ల 2.04. | గురువారం 27-12 -2018 |
|---|---|

**మేషం** : మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. కొంతమంది సూటిపోటి మాటలు పడటం వల్ల మానసిక ఆందోళనకు గురవుతారు. పాత వస్తువులను కొని ఇబ్బందులను ఎదుర్కొంటారు. ట్రాన్స్‌పోర్టు, ట్రావెలింగ్ రంగాల వారికి కలిసిరాగలదు. దూర ప్రాంతాలకే చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. **వృషభం** : ధనం ఏమాత్రం నిలబెట్టలేక పోయినా ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. అకాల భోజనం, ప్రశాంతత లోపం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో సమస్యలు తలెత్తుతాయి. రిజిస్ట్రేషన్లకు ఇది అనువైన సమయం కాదు. **మిథునం** :మీరు చేసే పనులకు బంధువుల నుంచి విమర్శలు, వ్యతిరేకత ఎదుర్కొనక తప్పదు. ముఖ్యులకు బహుమతులను అందజేస్తారు. రాబోయే కాలంలో ఖర్చులు, అవసరాలు మరింత పెరిగేందుకు ఆస్కారం ఉంది. నిరుద్యోగులకు ఉపాధి పథకాలు సంతృప్తికరంగా సాగుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండటం మచిది. **కర్కాటకం** : ప్రముఖులను కలుసుకుని బహు మతులను అందజేస్తారు. మధ్యవర్తిత్వం వహించుట వల్ల ఇబ్బందులను ఎదుర్కొం టారు. మీలోని శక్తిసామర్థ్యాలు ద్విగుణీకృతమయ్యే అవకాశం దక్కుతుంది. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో వారికి ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ధన లబ్ధి పొందుతారు. **సింహం** : ప్రైవేటు సంస్థలలోని వారికి ప్రతి విషయంలోనూ ఓర్పు, లౌక్యం అవసరం. మీ అభిరుచులకు తగిన వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు. విదేశాలకు వెళ్లడానికి చేయు యత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు పనివారితో చికాకులు ఎదురవుతాయి. ఉద్యోగస్తుల హోదా పెరగడంతో పాటు... బరువు బాధ్యతలు అధికమవుతాయి. **కన్య** :ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు అనుకూలిస్తాయి. స్త్రీలకు షాపింగ్, వ్యవహారాలలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు బోగస్ ప్రకటనలు, కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్త అవసరం. గృహంలో చికాకులు తొలగి ప్రశాంతత నెలకొంటుంది. మీ సంతానం కోసం ధనం బాగా వ్యవం చేయవలసి వస్తుంది. **తుల** : ఇప్పటివరకు విరోధులుగా ఉన్న వ్యక్తలను సుముఖం చేసుకోగలుగుతారు. ప్రేమికులు పెద్దల ఆగ్రహావేశాలకు గురికావలసి వస్తుంది. వాహన చోదకులకు ఆటంకాలు తప్పవు. బంధు మిత్రులతో మనస్పర్థలు తలెత్తు తాయి. చేతి వృత్తి వ్యాపారులకు లాభదాయకం. రాజకీయ రంగాల వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. **వృశ్చికం** : ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తినిస్తాయి. మిత్రుల కారణంగా మీ కార్యక్రమాలు మార్చుకోవలసి వస్తుంది. బంధువుల రాక వల్ల ఖర్చులు అధికమవుతాయి. సిమెంట్, ఇసుక, ఐరన్, కలప వ్యాపారులకు పురోభివృద్ధి. **ధనుస్సు** :వ్యాపారాల్లో నూతన భాగస్వాములను చేర్చుకునే విషయంలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి వస్తుంది. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యం తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. విద్యార్థుల ఆలోచనలు పక్కదారి పట్టే ఆస్కారం ఉంది. దైవ కార్య క్రమాలకు కుటుంబీకులతో ఉల్లాసంగా గడుపుతారు. **మకరం** : ఉద్యోగస్తుల శక్తి సామర్థ్యాలను అధికారులు గుర్తిస్తారు. మీ శ్రీమతి సలహా పాటించడం చిన్నతనంగా భావించకండి. విద్యా, వైజ్ఞానిక విషయాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విలాస వస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ అధికారుల నుంచి అభ్యంతరరాలెదుర్కోవలసి వస్తుంది. **కుంభం** :చిన్నాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. మీ జీవిత భాగస్వామి సలహా తీసుకోవడం శ్రేయస్కరం. ప్రైవేటు సంస్థలలోని వారికి ఓర్పు, నేర్పు పరీక్షా సమయం. అనవసరపు వాగ్దానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. రుణ యత్నాలు వాయిదా పడతాయి. దూర ప్రయాణాలు విసుగు కలిగిస్తాయి. **మీనం** : వ్యాపారంలో పెరిగిన పోటీని తట్టుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తారు. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. రుణ బాధలు తొలగుతాయి. నిరుద్యోగులకు ఇంట ర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ, ఏకాగ్రత అవసరం. పత్రాలకు సంబంధించిన విషయాలలో ఏకాగ్రత ముఖ్యం. ఉద్యోగస్తులకు అదనపు బాధ్యతలను స్వీకరిస్తారు.

# బాబాను దర్శించిన యోగులు



సంకీర్తన

శ్రీ చంద్రయోగి

ఆమె పెదనాన్న లక్ష్మీ నరసింహారావుగారు ఒకసారి శృంగేరీ పీఠాధిపతులను, వారి పరివారమును తమ ఇంటికి పిలిచి, ఆతిథ్యమివ్వాలని ఎంతో ప్రయత్నించి విఫలమయ్యారు. ఎంత ప్రార్థించినా వారు హైదరాబాద్ పరగణాలోకి రావటానికి అంగీకరించలేదు.

ఒకరోజు రాత్రి శారదాదేవీకి కలలో పెద్ద పెద్ద జడలు, గెడ్డము ఉన్న ఒకయోగి కనిపించి 'అమ్మాయీ! శంకరస్వామి మీ ఇంటికి తప్పక రాగలరు. మీ పెద్దనాన్నను స్వయంగా వెళ్ళి ఈసారి ఆహ్వానించమని చెప్పు. ఆయన తప్పక విచ్చేయగలరు. ఇది చంద్రయోగి ఆశీర్వాదము! ఈ విషయము నాన్నగారితో చెప్పు. నాకు నమస్కారము చేసుకొని నా దగ్గరకు రా..' అన్నారు. శారదాదేవి ఆయనతో 'నేను ఎక్కడకు రాను' అన్నది. అప్పుడు ఆ యోగి ఆ అమ్మాయి శిరస్సుపై హస్తము నుంచి 'నీవు వస్తావులే' అని చెప్పి వెళ్ళారు.

శారదాదేవి తండ్రితో ఈ స్వప్న వృత్తాంతమునంతా చెప్పింది. ఆ యోగి చెప్పినట్లే ఆమె పెదనాన్న వెళ్ళి శృంగేరీ శంకరస్వామిని ఆహ్వానించటము, ఆయన అంగీకరించి వారింటికి రావటము, వైభవోపేతంగా ఆ కార్యక్రమం జరగటము అన్నీ వారు చెప్పిన విధంగానే అయినాయి.

శారదాదేవి శృంగేరీ పీఠాధిపతులకు నమస్కారం చేసినప్పుడు ఆయన 'అమ్మాయికి మంచి భగవద్భక్తి ఉంది. ఈమెకు యోగులు. పుణ్య పురుషులు, మహనీయుల దర్శనమవుతుంది. లౌకికి చింతనలను విడిచి కలియుగంలో పరమేశ్వరావతార సేవతో తరిస్తుంది' అన్నారు.

ఒకసారి శారదాదేవి తన తండ్రి తాతలతో బదరీయాత్రకు వెళ్ళింది. అక్కడ బదరీలో ఒకచోట ఒక నాలుగు అంగుళముల చిన్న బంగారు కృష్ణ విగ్రహం ఆమెకు దొరికింది. బదరీలోనే ఆమె తండ్రి నుండి బాలగోపాల మంత్రమును ఉపదేశం పొందింది. ఆ మంత్రజప ప్రభావం చేత కూడా ఆమెకు కృష్ణభక్తి ఎక్కువయింది. 'నా గోపాలుడు, నా గోపాలుడు' అంటూ ఆమె ఆ చిన్న గోపాలుని బొమ్మను విడిచిపెట్టేదికాదు. ఆమె తనను తాను రాధగా ఊహించుకొని ఆ కృష్ణుణ్ణి తనివితీరా ఆరాధిస్తూ ఉండేది. ఆ నందనందనుడు ఎక్కడ కనిపిస్తాడా, ఎప్పుడు కనిపిస్తాడా అని తపించిపోయేది. ఆమెకు నదీతీరాలలో గోప గోపీ జనంతో తిరుగుతున్నట్లు, తామంతా గోపాలుని కోసం వెదుకుతున్నట్లు, ఋషిపత్నులతో యమునాతీరంలో ఎదురుచూస్తున్నట్లు దృశ్యాలు కనిపించేవి. ఆమె భక్తిని చూసి కొందరు ఆమెను రాధ అనికూడా పిలిచేవారు.

తరువాత శారదాదేవికి వివాహము జరగటము, వరుసగా ఆరుగురు పిల్లలు పుట్టిపోవడంతో ఆమెకు జీవితంపై విరక్తి కలిగింది. ఒకనాడు ఒక పంజాబు సాధువు ఇంటికి రాగా వారికి ఆతిథ్యమిచ్చి వారు ఎక్కడ ఉంటారో, ఏమిటో, వారి గురువు ఎవరో అడిగి తెలుసుకున్నది.

కొన్నాళ్ళ తరువాత శారదాదేవి ఆ సాధుపురుషుడు చెప్పిన ద్వారకాకొండలకు వెళ్ళటానికి నిశ్చయించుకుని, ముందు ఉజ్జయిని చేరి, అచ్చట నుండి ఓంకార క్షేత్రానికి పోయి అక్కడ ఒక నదిని దాటి, అరణ్యమార్గంలో అయిదురోజులు నడిచి, ఒక సొరంగం దాటి, చివరకు సిద్ధపురుషులు తపస్సు చేసుకొనే అద్భుతమైన తపోలోకానికి చేరుకున్నది.

అక్కడ బ్రహ్మజ్ఞానసంపన్నులైన తపస్సులు కనిపించారు. ముఖ్యంగా ఐదు గుహలలో ఐదుగురు గురువులు తపస్సమాధిలో ఉన్నారు. శారదాదేవి చెట్లక్రింద మూడు రోజులు జపం చేసుకొంటూ గడిపింది. నాలుగవనాడు సద్గురు మహరాజ్ తపస్వి వచ్చి 'వారిలో ఏ గురువు కావాలి నీకు?' అని అడిగారు. ఆ తపస్వికి 360 సంవత్సరాల వయస్సు ఉంటుందన్నారు.

ఆ గుహలలో సమాధి స్థితిలో ఉన్న ఐదుగురిలో ఒకరిని ఆమె ఎన్నుకున్నది. అప్పుడు ఆ తపస్వి మహరాజ్ 'నీవు ఎన్ను కొన్న ఆ గురువు పేరు చంద్రయోగి!' అన్నారు.



బాబ్జి

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# అక్రమ నిర్మాణాలపై తహశీల్థార్ ఉక్కుపాదం

## పెదముషిడివాడలో ఆక్రమణలు తొలగింపు



పరవాడ : ప్రభుత్వ స్థలాలును అక్రమించి అక్రమణ నిర్మాణాలు చేపడుతున్నవారుపై పరవాడ తహశీల్దార్ కె.వి.వి.శివ బుధవారము ఉక్కుపాదంమోపారు. పరవాడమండలము పెదముషిడివాడ గ్రామంలో సర్వేనెంబర్ 406లో గల ప్రభుత్వ స్థలాన్నిఅక్రమించి అనధికారికంగా నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న పరవాడ తహశీల్దార్ కె.వి.వి శివబుధవారము అక్రమణలు పరిశీలించి అక్రమణంగానిర్మాణాలు జరుపుతున్న పనులును జెసిబి యంత్రముతో తొలగించారు. అనంతరము అయన మాట్లడుతూ ఎంతటివారైనా ప్రభుత్వ స్థలాలును ఆయన అన్నారు. ఈయన వెంట అర్ ఐ పైడిరాజు, విఅర్వో భుజంగిరావు తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న ప్రముఖ జడ్జిలు



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారిని బుధవారం వివిధ జడ్జిలు దర్శించుకున్నారు వంశధార ట్రిబ్యునల్ చైర్మన్ జస్టిస్ ముకుంద శర్మ రిటైర్డ్ జడ్జి చతుర్వేది రిటైర్డ్ జడ్జి ప్రతిభారాణి బృందం స్వామిని దర్శించుకోగా ముంబయి హైకోర్టు జడ్జి జస్టిస్ సునీల్ పి దేశముఖ్ సతీ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. సింహగిరికి చేరుకున్నవీరికి ఆలయ అధికారులు సాంప్రదాయం ప్రకారం ఆలయంలోనికి స్వాగతం పలుకగా వీరందరూ కప్పస్తంబ ఆలింగనంచేసుకొన్నారు అనంతరం అంతరాలయంలో అర్చకస్వాములు వారి గోత్ర నామాలతో అర్చనలు చేయగా అనంతరం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఆలయ వైదికులు వీరికి బేడామండపంలో వేద ఆశీర్వచనం పలుకగా ఏ ఈ ఓ రాఘవకుమార్ గారు వీరికి స్వామి చిత్రపటం ప్రసాదములు అందజేశారు.





# నర్సీపట్నంలో ఘనంగా వంగవీటి రంగా వర్ధంతి



రంగ విగ్రహానికి నివాళ్ళు అర్పిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : స్వర్గీయ వంగవీటి మోహనరంగా వర్ధంతిని రంగా మిత్ర మండలి సభ్యులు నర్సీపట్నంలో ఘనంగా నిర్వహించారు. నర్సీపట్నంలోని రామారావు పేటలో రంగా మిత్ర మండలి అద్యక్షుడు ముత్యాల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా రంగా అభిమానులు పాల్గొన్నారు. మీసాల సుబ్బన్న, మీసాల సత్యనారాయణ, నంగిన వెంకట రమణలు రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రంగా ఆశయ సాధన కోసం కృషి చేయాలని యువతకు పిలుపు నిచ్చారు. బడుగు, బలహీన వర్గాల కోసం ఆయన ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అద్దేపల్లి గణేష్, ముత్యాల మోహన్, రామారావుపేట యూత్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపాలెం ఎంఎస్ఎంఈ పార్క్‌లో ఎస్సీ ఎస్టీలకు ప్లాట్లు కేటాయించాలి

## - జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం: పెందుర్తి మండలం గుర్రంపాలెం ఎం ఎస్ ఎం ఈ పార్కో మిగిలిన 21 ఫ్లాట్ లను ఎస్సీ ఎస్టీలకు కేటాయించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన అధ్యక్షతన డిస్టిక్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ మీటింగ్ కలెక్టరేట్ సమావేశంలో జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుర్రంపాలెం ఎంఎస్ఎంఈ పార్క్ లో మిగిలి ఉన్న 51 ప్లాట్లు మరియు నర్సీపట్నం మండలం రాచపల్లి ఎమ్ ఎస్ ఎమ్ ఈ పార్కో కాళీగా ఉన్న 178 ఫ్లాట్ల కేటాయింపుపై విస్తృత ప్రచారం కల్పించాలని పరిశ్రమలు, ఏపీ ఐ ఐ సి శాఖ అధికారులను ఆదేశించారు. బిల్డింగ్ ప్లాన్స్ అప్రూవల్, ఆన్లైన్ పేమెంట్ మరియు యాక్చువల్ పేమెంట్ విషయంలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్క రించేందుకు ఏపీఐఐసీ ఎండీ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. 33 క్లెయిమ్ లకు సంబంధించి కోటి ఎనభై ఆరు లక్షల మేర ప్రోత్సాహక నగదు అందించేందుకు ఆమోదం తెలిపారు.

జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రామలింగరాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై తీసుకున్న చర్యలను వివరించారు. ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ యతిరాజులు, కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, పలు పరిశ్రమల శాఖ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కంచరపాలెం ట్రాఫిక్ సిఐగా వైకుంఠరావు



కంచరపాలెం : కంచరపాలెం ట్రాఫిక్ సిఐగా కె. వైకుంఠరావు బాధ్యతలు స్వీకరించారు.ఈ మేరకు బుధవారం బాధ్యతలు స్వీకరించిన ఆయన సిబ్బందితో సమీక్షించారు.

రహదారిపై ప్రమా దాల నివారణకు రహదారిపై వాహన దారులకు పూర్తి స్థాయి లో అవగహన కలిగే విధంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని పేర్కొ న్నారు. 2004 బ్యాచ్‌కు చెందిన ఆయన ఇదివరకు గోపాల పట్నం లా అండ్ ఆర్డర్ సిఐ గా బాధ్యతలు నిర్వహించిన ఆయన ప్రస్తుతం సిట్ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# పెథాయ్ తుఫాన్ బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ



భీమునిపట్నం : భీమిలి మండలం మంగమారి పేట, పెద నాగమయ్యపాలెం గ్రామాలలో బుదవారం పెథాయ్ తుఫాన్ బాధితులకు నిత్యావసర సరుకులు భీమిలి నియోజకవర్గ గంటా ప్రతినిధి విజయ్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు పకృతి వైపరీత్యాలలో అన్ని విధాలా ఆదుకోవడంలో పూర్తిగా సఫలీకృతం అయినది తెలిపారు. అనంతరం తగరపువలస డివిజన్ 10వ వార్డు లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ డీఏ చైర్మన్ గాడు వెంకటప్పడ , భీమిలి మండల ఎంపిపి యరబాల కృష్ణవేణి అనిల్ ప్రసాద్, వైస్ ఎంపిపి గరికిన నాగమణి పరశురామ్, భీమిలి మండల పార్టీ అధ్యక్షుడు డిఏఎన్ రాజు , కె నగరపాలెం, చేపలుప్పాడ గ్రామ పంచాయతీ సర్పంచులు గరికిన సుద కింగ్, రాము, ఎంపిటిసి కారి అప్పారావు, ఏఎంసీ డైరెక్టర్ శిరపు రమణ, భీమిలి, తగరపువలస డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు, కొప్పల రమేష్, బడిగంటల నీలకంఠం గారు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మహిళలు, లబ్ధిదారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# దళిత కులాల సంక్షేమ సేవాసంఘం సమావేశం

భీమునిపట్నం : తగరపువలస దళిత కులాల సంక్షేమ సేవా సంఘం సమావేశం భీమిలి మండలం తాటితూరు గ్రామం లో అంబేద్కర్ భవనం దగ్గర జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డి.కె.ఎస్.ఎస్ జిల్లా అధ్యక్షులు పతివాడ రాంబాబు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీలను రాజకీయ నాయకులు ఓట్లు వేసే యంత్రాలు గా వాడుకుంటున్నాయనీ ఆవేదన వ్యక్తంచేశారు. అన్ని రంగాల్లో ఎస్సీలు అభివృద్ధి చెందాలంటే రాజకీయ నాయకులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని చెప్పారు.

సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అమలు అయేటట్లు చూడాలని, ఎస్సీల సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా ఖర్చు చేయాలనీ, అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును యధావిధిగా అమలుచేసి రాజ్యాంగ భద్రతను కాపాడాలని అన్నారు.

భీమిలి రూరల్ మండలం డి.కె.ఎస్.ఎస్ అధ్యక్షులు సామంతుల సత్తిరాజు అధ్యక్షత న జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఈశ్వర్రావు , భీమిలి నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శులు రవ్వ వెంకటరావు, రాంబాబు, భీమిలి, ఆనందపురం, పద్మనాభం ,భీమిలి జీవిఎంసి అధ్యక్షులు మామిడి ఉదయ్ శంకర్, సత్యనారాయణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 48,49 వ వార్డులకు చెందిన అరుంధతి సంక్షేమ సంఘం నాయకులను, మహిళలను పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన విశాఖ నగర వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు డాక్టర్:విజయప్రసాద్ మళ్ళ మాజీ ఎమ్మెల్యే విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త

# పేదల కళ్లల్లో ఆనందమే ప్రభుత్వ ధ్యేయం

## - ఎమ్మెల్యే పంచకర్ల



యలమంచిలి : తెలుగుదేశం పార్టీ చేపట్టిన గ్రామ దర్శిని గ్రామ వికాసం ముగింపు కార్యక్రమంలో బాగంగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివసరావు మరియు స్థానిక శాసన సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ రూరల్ ఆధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు యలమంచిలి మండలంలోని ఏటికొప్పాక గ్రామంలో పర్యటించారు. ప్రజలని కలిసి వారి అవసరములను మరియు సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. దీనిలో బాగంగా ఆధారణ పనిముట్లను (ఇస్థిరి పెట్టెలను) ఆయా లబ్ధిదారులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాంద్రకోట చిరంజీవి, వైస్ ఎం.పి.పి శేషు, మాజీ సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ సేవా భావం పెంచుకోవాలి

యలమంచిలి రూరల్ : ప్రతీ ఒక్కరూ పేద ప్రజల పట్ల ఆదరణ భావంతో మెలగాలని, సేవాభావం పెంపొందించుకోవాలని విజయనగరం జిల్లా ఆడిట్ ఆఫీసర్ రేగుల మల్లిక అన్నారు. మండలంలోని తెరువుపల్లి గ్రామంలో ఆదరణ పౌండేషన్ ఆధ్వర్యంలో ఆనాథలకు, పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ టివి.వ్యాఖ్యాత అద్దేపల్లి రవిబాబు మాట్లాడుతూ సమాజంలో ప్రతీ ఒక్కరూ తమ సంపాదనలో ఎంతో కొంత ధానధర్మాలకు వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదరణ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మండే సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ టి.శ్రీనివాస్, ట్రెజరల్ సూర్యారావు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ 94వ ఆవిర్భవ దినోత్సవం

గొలుగొండ : భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) గొలుగొండ మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ 94వ ఆవిర్భవం సందర్భంగా గొలుగొండ మండల కేంద్రంలో సిపిఐ సీనియర్ నాయకులు మేకా సత్యనారాయణ అరుణపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ నాటి స్వాతంత్ర పోరాట కాలంలో 1925వ సంవత్సరంలో భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించారన్నారు. సమసమాజ స్థాపన కోసం పని చేయాలని చాటి చెప్పిందన్నారు. నేటి పాలకుల కుటిల రాజకీయ పాలన సాగిస్తూ ప్రజా వ్యతిరేక విధానాల అవలంభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నల్లబెల్లి శ్రీనువాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.రాధాకృష్ణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బి.సత్తిబాబు, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలు టీడీపీకి కంచుకోట

## - బీసీల సమస్యలు పరిష్కరిస్తాం - ఎమ్మెల్యే వాసుపల్లి





విశాఖపట్నం : బీసీలు టీడీపీకి కంచుకోట అని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. 26వవార్డు, సైలాడ కల్యాణ మండపంలో 'జయహో బీసీ సదస్సు'ను ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. టీడీపీతోనే బీసీల సంక్షేమం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బీసీల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించడం జరుగుతుంని అన్నారు. బీసీల ఆర్ధికంగా బలపడాలన్నారు. రాజకీయంగా కీలకభూమి పోషించా లన్నారు. బీసీల కోసం సీఎం చంద్రబాబు ఆదరణ పథకం తీసుకువచ్చారని, ఆదరణ ప్రతీ బీసీకి చేర్చే బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని ఉద్ఘాటించారు. బీసీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి వుందని, బీసీల రుణాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీసీల కోసం అందిస్తున్న స్వయం ఉపాధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాలుగళ్ళన్నర ఏళ్లలో రాష్ట్రం గణనీయంగా అభివృద్ధి చెందిందన్నారు. అభివృద్ధిని జీర్ణించుకోలేని ప్రతిపక్ష నాయకులు కుట్రలకు తెరతీశారని ధ్వజమెత్తారు.

WANTED
• PERSONAL ASSISTANT
• CASHIER
• PHOTO GRAPHER CUM DESIGNER
• OFFICE ASSISTANT
• MARKETING EXECUTIVES
93942 93547

2019 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్ కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749,

# ఘనంగా టీచర్స్ హెల్ప్ గ్రూప్ రెండవ వార్షికోత్సవం



భీమునిపట్నం : తగరపువలస బంతాట మైదానంలో వున్న జ్యూట్ మిల్ కళ్యాణమండపం లో టీచర్స్ హెల్ప్ గ్రూప్ రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.కె ముత్యాలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా భీమిలి ఎంపీపీ యరబాల కృష్ణవేణి హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు కేవలం వారి విధులకు మాత్రమే పరిమితం కాకుండా పేదవిద్యార్థుల సహాయం నిమిత్తం టీచర్స్ హెల్ప్ సంస్థ ను స్థాపించి రెండేళ్లుగా పేద విద్యార్థులకు వివిధ రూపాలలో సహాయం అందిస్తున్న సంస్థ సభ్యులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె ఈ సంస్థకు పదివేల రూపాయలు విరాళంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో వివిద పాఠశాలలకు చెందిన 200 మంది విద్యార్థులుకు స్కూలు బ్యాగ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మరగడ రామకృష్ణ, సహాధ్యక్షులు మంత్రి ప్రగడ సత్య బాపిరాజు, గౌరవ సలహాదారు ఎం అప్పారావు, ప్రధాన కార్యదర్శి శ్యామలాంబ, ఉపాధ్యక్షులు రమ్య, కొయ్య సూరిబాబు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## CHANGE OF SURNAME

I, REDDY HIMA VARDHAN, R/o H.No.42-3, Thavvavanipalem, Amruthapuram Post, Sabbavaram Mandal, Visakhapatnam District-531035, hereby state that my surname is changed from REDDY TO REDDI & full name is REDDI HIMA VARDHAN.

## CHANGE OF NAME & D.o.B

I, JAMI GOURI, R/O H.No.42-3, Thavvavanipalem, Amruthapuram Post, Sabbavaram Mandal, Visakhapatnam District-531035, hereby state that my name & Date of Birth is Changed from JAMI GOURI & D.o.B. 24-04-1991 to REDDI GOURI W/O.DEMUDU BABU REDDI & 01.10.1991.

# అగ్నిబాధితులకు ఆర్థిక సహాయం



యానాం: తీర ప్రాంతమైన సావిత్రి నగర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో తాటికాఇల్లులు దగ్ధమైన ఘటనలో బాధిత కుటుంబాలకు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మాల్లాడి క్రిష్ణారావు ఆర్థిక సహాయం అందచేశారు. మంగళవారం రాత్రి ప్రమాదవశాత్తు గ్యాస్ సిలెండర్ పేలి రెండు తాటాకుఇల్లులు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనలో ఇంట్లో వున్న సామగ్రి కాలిబూడిద అవ్వడంతో సర్వశం కొల్పోయిన ఒఈ కుటుంబాలకు ప్రభుత్వ పరాంగా ఒక్కొక్కరికి. 5200 ఆర్థిక సహాయాన్ని అందచేశారు. బాధితులు పోలోటి వీరబాబు, మల్లాడి లోవరాజు లకు అందచేశారు. ఇల్లలో అద్దెకు ఉండటున్న చింతావీరబాబు, పంతాడి రాజులకు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. అలాగే అగ్నికులక్షత్రియ సేవా సంఘం తరుపున బాధిత కుటుంబాలకు రు. 2000 నగదు, బియ్యం, నిత్యావసర వస్తువలు అందచేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూశాఖ ఇన్‌ఛార్జి డిటి జయచంద్రన్, విఆర్‌వోలు ఆ గ్రామ పెద్దలు, సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శివసదన్ కాటేజీ నిర్మాణానికి దాతలు విరాళములు



అన్నవరం:తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో భక్తుల యొక్క వసతి సౌకర్యార్థం నిర్మిస్తున్న శివసదన్ కాటేజీ నిర్మాణం కొరకు డోనర్ స్కీం ద్వారా పూర్తి దాతల పేరున నిర్మించ తలపెట్టిన శివసదన్ కాటేజీ రూము ఒక్కంటికి 10 లక్షల రూపాయలు చొప్పున ఇవ్వడానకి 6 రూములకు 60 లక్షలు చెల్లించుటకు హీస్ ఇన్ ఫ్రా ప్రయివేటు లిమిటెడ్ రాజమండ్రి,ఎన్ఆర్ కనస్ట్రక్షన్ రాజమండ్రి, మంతెఫ్పు.కళావతి మరియు అల్లూరి. ప్రభావతి రాజమండ్రి, డివియస్.రమాదేవి మరియు భూపతిరాజు హైమావతి సూర్యకుమారి రాజమండ్రి, మాక్స్ ఇన్ ఫ్రా (ఇండియా) లిమిటెడ్ హైదరాబాదు, డి.సీతారామచంద్రరాజు రాజమండ్రి అను ఆరు కంపెనీలు వారు ముందుకు వచ్చి శివసదన్ నందు 6 రూములకు 60 లక్షల రూపాయలు చెల్లించుటకు అంగీకారము తెలుపుతూ అడ్వాన్స్‌గా 6 లక్షల రూపాయలు డిడి నీ దేవస్థానం ఏసి ఈరంకి.జగన్నాధరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంటా.విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులను పరామర్శించిన పరుచూరి



అనకాపల్లి : పట్నంలో నెహ్రూచౌక్ జంక్షన్‌లో నాల్గవరోజుకు చేరుకున్న, అగ్రిగోల్డ్ బాధితులను కాంగ్రెస్‌పార్టీ నాయుకలు పరుచూరి భాస్కర రావు బుధవారం పరామర్శించారు. వారు చేస్తున్న పోరాటానికి సంఘీభావం తెలియ జేసారు. అందరికీ పూలమాలలు వేసారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీ ఒక్క అగ్రీగోల్డ్ బాధితులకు చెల్లించాల్సిన సొమ్ము చెల్లించేందుకు వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మోస పూరిత వాగ్దానాలతో కాలయాపన చేయ డం తగదన్నారు. అగ్రిగోల్డ్ కష్టమర్స్ ఏజెంట్ వెల్ఫేర్ అసోషియన్ చేస్తున్న ఈ ఆందోళనకు సంపూర్ణ సహకారం కాంగ్రెస్ పార్టీ నుండి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యమ్రంలో ఆయనతో పాటు, పలువురు కార్యకర్తలు తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటన విజయవంతంచేయాలి

### ఎమ్మెల్యే పీలా పిలుపు

అనకాపల్లి: ఈనెల 28న అనకాపల్లి పర్యటనకు విచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయ వంతం చేయాలని అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్దానిక నూకాంబిక అమ్మవారి ఆలయంలో కార్యకర్తల విస్తృత స్దాయి సమావేశం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభో త్సవంతో పాటు ఈ ప్రాంత ప్రజల కోరికైన తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీని ఆయన ప్రారంభి స్తారని చెప్పారు. ఎన్టీఆర్ స్టేడియం నుండే ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. పెద్ద ఎత్తున బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నా రు. డిసిఎంఎస్ ఆవరణలో రైతులకు పాడి పశు వులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యకర్తలందరూ గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి సమావేశానికి అభిమానులు ప్రజలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యకర్తల కృషి ఫలితంగానే ఈ ప్రాంతం అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రదాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షు లు కాంద్రేగుల నారాయణరావు, మహిళా నాయకురాలు కాంద్రేగుల సత్యవతి, బిఎస్ఎంకే జోగినాయుడు, తాకాశి బాబు, తదితరులు ప్రసంగించారు. ఎన్నడూ లేని విధంగా ఆయన కు స్వాగతం పలకాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

## మనస్తాపంలో మల్కాపురానికి చెందిన వ్యక్తి ఆత్మహత్య



మల్కాపురం : మల్కా పురం ప్రాంతానికి చెందిన హేమంత్ అనే వ్యక్తి ఆత్య హత్య చేసుకున్న ఘటన స్దానికంగా కలకలం రేపిం ది. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం మల్కాపురం ప్రాంతానికి చెందిన హే మంత్ క్యాబ్ డ్రైవరుగా పనిచేస్తూ జీవనం సాగించే వాడు. ఈ తరుణంలోనే మద్యానికి భానిసై రోజు మధ్యం సేవించేవాడు. డబ్బులు కోసం చిన్న చిన్న దొంగతనాలు కూడా చేస్తూ ఇంట్లో వారికి తలనొప్పిగా మారాడు. ఈ మేరకు ఒక కేసులో నిందితుడిగా ఉన్న హేమంత్ గురువారం తీర్పు వెలువడుతున్న తరుణంలో ఆ కేసులో తనకి శిక్ష పడుతందేమో అన్న భయంతో స్దానిక జింక్ కర్మాగారం సమీపంలోని చెట్లు పొదలలో ఉరివేసుకని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్దలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 47వ వార్డు వైసిపి యూత్ ప్రెసిడెంట్‌గా కోరాడ రవికిరణ్



మల్కాపురం : జివిఎంసి 47వ వార్డు వైసిపి యూత్ ప్రెసిడెంట్‌గా కోరాడ రవికిరణ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు వైకాప అద్యక్షుడు జగన్మోహనరెడ్డి ఆదేశాల ప్రకారం బుధవారం ఉత్తర్వులు అందినట్లు వైకాప నగర అద్యక్షుడు మళ్ల విజయప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా కోరాడ రవికిరణ్ మాట్లాడుతూ పార్టీ తన ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని, పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

## నూతన కార్యవర్గం ఎంపిక

యానాం: శ్రీ ఉదయ క్రిష్ణా వంశీ మిషిన్ వర్కర్స్ కో ఆపరేటివ్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధంప్ర్యక్షులుగా కరినేడి ఈశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కాటం శెట్టి వీరభద్రరావు, ప్రధాన కార్యదర్శిగా వంగా వీరబాబు, సభ్యులుగా కర్రిరాజు, ఆదిమూలం ఆదినారాయణ, ఎర్రం గణపతిలను సభ్యు లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావును నూతన కమిటీ సభ్యులు అందరూ మర్యా దపూర్వకంగా కలుసుకొని దుశ్శాలవతో సత్కరించారు. ఈ సందర్భంగా వారియొక్క సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్ళారు. ఈ కార్యక్రమంలో షిరిడిసాయి మేషన్స్ వర్కర్స్ యూని యన్ అధ్యక్షులు కర్రా ఆదినారాయణ, కొప్పుశెట్టి వెంకనబాబు, దవులూరి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కుపై అవగాహన

తాళ్లరేవు: రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటుహక్కును సద్వినియోగం చే9సుకోవాలని ఆదర్శ భారత్ యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు విత్తనాల కరిమెల స్వామి పిలుపునిచ్చారు. సీతారాంపురం గ్రామంలో ఆ సంఘం ఆధ్వర్యంలో నోటుకు ఓటును అమ్ముకోవద్దు అంటూ బుర్రకథ ద్వారా కళాకారులు ప్రజలకు అవగాహన కల్పించారు. మహనీయులు త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు వెళ్ళాలని కోరుతూ ఆ సంఘం కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పి. నాగబాబు, జి. బాలాజి, కె. నరేష్, ఎస్ శివ, పి. బాలవెంకటరమణ, టి. ఈశ్వరరావు, ఎస్. రాంబాబు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎర్రా జగన్నాధరావు జయంతి



యానాం: స్వాతంత్ర సమరయోధులు మాజీ మేయర్ ఎర్రా జగన్నాధరావు జయంతి వేడుకలను యానంలో ఘనంగా నిర్వమించారు. బుధవారం ఉదయం స్థానిక రాజీవ్ గాంధీ బీచ్‌లోని ఆయన శిలా విగ్రహానికి మున్సిపల్ కమీషనర్ జి. గౌరీ సరోజా, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మద్యింశెట్టి జియన్న, ఎ. నారాద, ఎ. వెంకటేశ్వరరావు, పి. నాగేశ్వరరావు, ఇస్మాయల్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతి యువకులకు శిక్షణ, ఉపాధి

విశాఖపట్నం: టెక్ మహింద్ర ఫౌండేషన్ వారి సహకారంతో భాగవతుల చారిటబుల్ ట్రస్ట్ సంస్థ వారు ఇంటర్, డిగ్రీ అయన 18 నుండి 29 సంవత్సరాల వయసులోపు నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు గల కోర్సులలో శిక్షణ అందించి ఉపాధి కల్పించనున్నట్లు సంస్థ సెక్రటరీ భాగవతుల శ్రీరామ్‌మూర్తి తెలిపారు. కంప్యూటర్ కోర్సు, హెచ్‌టిఎంఎల్, ఫోటోషాప్, టైపింగ్, ఇంటర్నెట్, స్పోకెన్ ఇంగ్లీష్, వర్క్ ప్లేస్ రెడీనెస్, ఐటిఈ ఎస్, సి ఆర్ ఎస్, హాస్పిటాలిటీ, ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ కోర్సులలో 3 నెలల పాటు శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు ద్వారకానగర్, బిసిటి టెక్ మహింద్ర స్మార్ట్ సెంటర్, 47-9-13/1, 3వ లైన్, 2వ అంతస్తు, శ్రీసాయి ప్లాజా, ద్వారకానగర్, సెల్ నెంబర్ : 9866894969, 6309956380, 0891250008 లకు 28-12-18 ముందుగా సంప్రదింవలసిందిగా ప్రొజెక్ట్ మేనేజర్ కె. ప్రభావతి తెలిపారు.

## రూ. 60 లక్షలతో సామాజిక భవనాలకు చినరాజప్ప శంకుస్థాపన



పెద్దాపురం: నియోజకవర్గాన్ని అన్ని మౌలిక వసతులతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరగుతుందని రాష్ట్ర హోంమంత్రి చినరాజప్ప తెలిపారు. బుధవారం నగర దర్శని, నగర వికాశం కార్యక్రమంలో భాగంగా పెద్దాపురం 12 వ వార్డు కొండయ్య పేటలో రూ. 60 లక్షలతో మూడు సామాజిక భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని ప్రణాళిబద్ధంగా అన్ని వర్గాలకు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికలలో మరింత అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు తనకు సహకరించాలని చినరాజప్ప కోరారు. ఈ సమావేశంలో ఆత్మా చైర్మన్ రాంబాబు, మునిసిపల్ చైర్మన్ రాజా సూరిబాబారాజు, కమీషనర్ శేషాద్రి, కౌన్సిలర్లు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 6వ రోజు అట్టహాసంగా టీ10 క్రికెట్ పోటీలు



మల్కాపురం : జివిఎంసి 47వ వార్డు పరిధి శ్రీహరి పురంలోని గుల్లల పాలెం మైదానంలో జరుగుతన్న టీ10 క్రికెట్ పోటీలను 6వ రోజు వైకాప ఇంచార్జి దాడి సత్యనారాయణ పాల్గొని ముందుగా టాస్ వేసి పోటీలను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులలో ఉత్సాహన్ని నింపేందుకు ఇటువంటి పోటీలు చాలా అవసరమని, విద్యతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి చూపించాలని అన్నారు. పోటీలను నిర్వహిస్తున్న ఎంవివి సత్యనారాయణకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

## ఇంటింటికీ స్వీట్లు, క్యాలెండర్లు పంపిణీ



*అన్నవరం: తూ.గో.జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని సుమారు లక్ష కుటుంబాలకు క్రిస్మస్, నూతన సంవత్సర మరియు సంక్రాంతి కానుకగా డిసీసీబి చైర్మెన్ వరపుల.రాజా ఆదేశాల మేరకు నియోజకవర్గంలో స్వీట్స్ మరియు క్యాలెండర్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ప్రత్తిపాడు మండలం, గజ్జనపూడి గ్రామంలో 1193 కుటుంబాలకు స్వీట్స్ మరియు క్యాలెండర్ పంపిణీ చేస్తున్న అన్నవరం రాజన్న యువసేన సభ్యులు రాజాల.చిట్టిబాబు ఆద్వర్యంలో పంపిణీ చేసారు.*

# గృహ నిర్మాణ శాఖను వ్యతిరేకిస్తున్న ప్రజలు

కాట్రేనికోన : కాట్రేనికోన మండలంలో మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు గృహ నిర్మాణ శాఖను వ్యతిరేకిస్తున్నారు. ఎందుకంటే తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు ఎన్ని కార్యక్ర మాలు చేసినా ఫలితం లేకుండా పోయింది. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయి. కాట్రేనికోనలో గృహ నిర్మాణశాఖకు సంబంధిం చిన ఋణాలు లిస్టులో ఆధారపడి ఉంటుంది. ఈ లిస్టులు ప్రజలను తీవ్రంగా మోసం చేశాయి. తమకు లోన్ వస్తుందని ప్రజలు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో గృహాలు మంజూరు కాలేదు. అలాగే ఋణాలు ఎవరెవరికి రావాలో ప్రజాప్రతినిధులు అధికారులకు ఇచ్చిన లిస్ట్ నిర్ణయిస్తుంది. ఈ విధమైన పరిపాలన కారణంగా ప్రజలు తీవ్రంగా మోసపోయి తమకు లోన్ వస్తుందని ఆసపడ్డామని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. అలాగే మండలంలోని ప్రజలు గృహ నిర్మాణ శాఖ అధికారులను నిలదీస్తున్నారు. తమకు లోన్ ఎప్పుడు వస్తుందో అని అధికారులను ప్రశ్నిస్తే సమాధానం లేని పరిస్థితి ఏర్పడింది.

# పార్టీ ప్రచారంపై పట్టు బిగించిన చినరాజప్ప క్షేత్రస్థాయిలో పరిశీలన



పెద్దాపురం: పెద్దాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయకత్వంలో ప్రజలకు ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అన్న విషయంపై రాష్ట్ర హోంమంత్రి ఉపముఖ్య మంత్రి చినరాజప్ప పట్టు బిగించారు. ఈ సందర్భంగా స్థానిక క్యాంపు కార్యాలయంలో విజయభాను రిపోర్టర్‌తో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గృహనిర్మాణాలు, రోడ్లు విస్తరణ, కమ్యూనిటీ హాలల నిర్మాణం, నూతన బస్టాండ్, మార్కెట్, ఆసుపత్రుల మొదలగు అబివృద్ధి పనులు ప్రారంభించామని, పథకాలు అన్ని అందుతున్నాయాలేదా అన్న విషయం స్వయంగా తిరిగి తెలుసుకుంటున్నానని తెలిపారు. పార్టీ పరంగా కొంతమంది నాయకులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు ప్రజలకు చేర్చడంలో కొంత అసంతృప్తి ఉందని తెలిపారు. నియోజకవర్గంలో గల 54 గ్రామాలలో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం, సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులో ఉండు విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పెద్దాపురం నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి, నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తానని చినరాజప్ప తెలిపారు.

# ఎమ్మెల్యేకు రైతులంటే ప్రేమ లేదు

### జనసేన సీతారాం



అనకాపల్లి: అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందు సత్యనారాయణకు రైతులంటే ఎంత మాత్రం ప్రేమ లేదని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం విమర్శించారు. అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన నాయకులు చేస్తున్న దీక్షలు బుధవారం నాటికి 15 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ ప్రభుత్వం పరిహారం మంజూరు చేసినా నకిలీ పేర్లతో పరిహారం కాజేయడానికి కుదరలేదనే దుర్భుద్ధి తో నిజమైన రైతులకు పరిహారం ఇవ్వకుండా మొండి కేయడం సరికాదన్నారు. జరిగిన కుంభకోణం జనసేన బయటపెట్టినా ఎమ్మెల్యే పీలా కనీసం సిగ్గు లేకుండా పాత ధోరణిని అవలంబించడం ఆయన దిగజారుడు తనానికి ఉదాహరణ అని చెప్పారు. ఈ ప్రాంత రైతులకు జరుగుతున్న అన్యాయం ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియదని తాము భావిస్తున్నట్లు తెలిపారు. ఏమైనా చంద్రబాబు అనకాపల్లి పర్యటనకు వచ్చినప్పుడు ఆయన దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని సీతారాం తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాడి బుజ్జి, ఐ. నాయుడు, కర్రి సురేష్, రైతులు కుండల లోవరాజు, ఉరుకూటి అప్పారావు, బోర రాజు, ఉరుకూటి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## వనభోజన మహోత్సావానికి బయలుదేరి వెళ్లిన యాదవ మహిళలు



మల్కాపురం : విశాఖ జిల్లా యాదవ మహిళా సంక్షేమ సంఘం ఆద్వర్యంలో బుధవారం జరగనున్న వనబోజన మమోత్సవానికి పారిశ్రామిక ప్రాంత యాదవ మహిళలు బమలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మహిళలంతా మాట్లాడుతూ తమ సామాజిక వర్గం ప్రతి ఏడాది వనభోజన కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహి స్తుందని, ఇటువంటి కార్యక్రమాలతో తమ వర్గ ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తోనంగి వెంకటరమణి యాదవ్, ప్రసాదుల లలితయాదవ్, ఏదురు అనురాధయాదవ్, జగదేశ్వరీ, సత్యవతి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సరస్‌కు విశేష ఆదరణ
















( మొదటి పేజీ తరువాయి )

స్కిట్‌లను బధ్రం ఫౌండేషన్, ఆర్‌జె క్రిష్ణ మిమిక్రి, కుమారి, రమేష్‌లు గీతాలాపనతో అలరించారు.

**ఆశాజనకంగా విక్రయాలు**

వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన స్వయం సహాయక బృందాల సభ్యులు వివిధ ఉత్పత్తులు ఇక్కడ కొలువుతీరాయి. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జనవరి 3వ తేదీ వరకు సరస్ డ్వాక్రాబజార్ జరగనుంది.

దేశం నలుమూలల నుంచి 450 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు దీనిలో పాల్గొంటున్నారు. ఈ స్టాల్స్‌లో జనవరి 3వ తేదీ వరకు వస్త్ర, హస్తకళ, ఆహార ఉత్పత్తుల ప్రదర్శన విక్రయాలు జరుపుతారు. వివిధ రాష్ట్రాల ఆహార పదార్థాలను విశాఖ వాసులకు అందించే విధంగా ప్రత్యేకంగా 30 ఫుడ్ స్టాల్స్‌ను సైతం ఏర్పాటు చేశారు.

**దేశ వ్యాప్తంగా స్వయంసహాయక సభ్యులు హాజరు**

హర్యానా, తెలంగాణ లెదర్ బ్యాగులు, జార్ఖండ్ దుస్తులు, కేరళ నూనెలు, చిప్స్, హల్వా, సుగంధ ద్రవ్యాలు, మహారాష్ట్ర కాటన్ దుస్తులు, కాశ్మీర్ చీరలు, షాల్స్, డ్రస్ మెటీరియల్స్, ఉత్తర ప్రదేశ్ చొక్కాలు, ఒరిస్సా లేస్ వస్తువులు, మట్టి, వెదురు, చెక్క బొమ్మలు,ఛత్తీస్‌ఘడ్ బెల్ మెటల్ వస్తువులు, బొమ్మలు, చెక్క వస్తువులు, వెస్ట్ బెంగాల్ కాగితం పువ్వులు, వస్త్రాలు, అస్సాం కాటన్, సిల్క్ చీరలు, హర్యానా గాజు బొమ్మలు, ఉత్తర్ ప్రదేశ్ ఎంబ్రాయిడరీ దుస్తులు, బీహార్ డ్రస్‌మెటీరియల్స్, కేరళ వెదురు వస్తువులు, ఒరిస్సా గోల్డెన్ గ్రాస్ వస్తువులు, శ్రీకాకుళం సాండ్ ఆర్ట్ పెయింట్, అస్సాం వెదురు వస్తువులు, నేషనల్ జ్యూట్ బోర్డ్ ఉత్పత్తులు, నాబార్డ్, మెప్మా, తెలంగాణ రాష్ట్ర ఉత్పత్తులు, వస్త్రాలు ఇక్కడ అందుబాటులో ఉంచడం జరిగింది.

# గోల్డెన్‌డేస్ రన్నింగ్!



పుష్కరకాలంగా తెలుగు ప్రేక్షకుల్ని అలరిస్తున్నది పంజాబీ సోయగం కాజల్ అగర్వాల్. వెండితెరపై చందమామలా తళు కులీనుతూ వన్నెతగ్గని శోభతో ఇప్పటికీ యువ హృదయాల్ని కొల్లగొడుతున్నది. కెరీర్‌లో ఎన్నో జయాపజయాల్ని చవిచూసిన ఈ సుందరి మగధీర చిత్రం తన సినీ జీవితంలో కీలక మలుపులా నిలిచిందని చెప్పింది. ఆమె మాట్లాడుతూ మగధీర సినిమా తర్వాతే నా కెరీర్‌లో గోల్డెన్‌డేస్ మొదలయ్యాయి. వరుసగా మంచి సినిమాల్లో అవకాశాలు లభించాయి. నటిగా నా ప్రతిభాసామర్థ్యాల్ని పూర్తిస్థాయిలో నిరూపించుకునే అవకాశం దక్కింది. ఆ సినిమా విజయాన్ని ఇప్పటికీ ఆస్వాదిస్తున్నాను అని చెప్పింది. ప్రస్తుతం కాజల్ అగర్వాల్ భారతీయుడు-2 చిత్రంలో కమల్‌హాసన్ సరసన కథానాయికగా నటిస్తున్నది. ఈ చిత్రం గురించి చెబుతూ ప్రతిష్టాత్మక సినిమాలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ చిత్రం కోసం సంప్రదాయ విద్యల్ని నేర్చుకుంటున్నా. నా కెరీర్‌ను మరో మెట్టు ఎక్కించే చిత్రమవుతుందన్న విశ్వాసం ఉంది అని తెలిపింది. ఈ సినిమాతో పాటు క్వీన్ తమిళ రీమేక్ ప్యారిస్ ప్యారిస్‌లో కాజల్ కథానాయికగా నటిస్తున్నది. తెలుగులో బెల్లంకొండ సాయిశ్రీనివాస్ హీరోగా తేజ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రంలో కాజల్ అగర్వాల్ నటిస్తున్నది.

# చిత్రభాను

## పూరీ కనెక్ట్స్ విత్ రామ్



రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఓ సినిమా సెట్స్‌పైకి రానుందంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఆ వార్తలు నిజమే అంటూ కథానాయిక ఛార్మి మంగళవారం ట్విట్టర్ ద్వారా వెల్లడించింది. ఈ ప్రాజెక్ట్‌ను వెల్లడిస్తున్నందుకు ఆనందంగా వుంది. మా సంస్థ నిర్మించబోయే కొత్త చిత్రాన్ని ఎనర్జిటిక్ స్టార్ రామ్‌తో చేయబోతున్నాం. పూరిజగన్నాథ్ టూరింగ్ టాకీస్ పతాకంపై లావణ్య సమర్పణలో పూరీ కనెక్ట్స్ ఈ చిత్రాన్ని నిర్మించనుంది. వచ్చే ఏడాది మేలో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని సన్నాహాలు చేస్తున్నాం అని తెలిపింది. ఇందులో రామ్ గెటప్, లుక్ కొత్తగా వుంటాయని, జనవరిలో చిత్రాన్ని లాంఛనంగా సెట్స్‌పైకి తీసుకురానున్నారని తెలిసింది. హలో గురూ ప్రేమ కోసమే అనుకున్నంతగా సంత ృప్తినివ్వలేకపోయినా ఆదరించారు. దీనికి బదులుగా ఈసారి వడ్డీతో సహా మీకు తిరిగిచ్చేస్తాను అంటూ రామ్ ఇటీవల ట్విట్టర్ ద్వారా వెల్లడించిన విషయం తెలిసిందే. తన మాటలకు తగ్గట్టే సినిమా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనుందని, ఈ చిత్రానికి పండుగాడు అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారని చిత్ర వర్గాల సమాచారం.



## హారర్ సినిమాలంటే ఇష్టం



ఎక్కడికి పోతావు చిన్నవాడా తర్వాత నటనకు ప్రాధాన్యమున్న పాత్రలు చేయాలని నిర్ణయించుకున్నాను. ఆ ఆలోచనకు అనుగుణంగానే విభిన్నమైన కథాంశాలతో తెలుగులో సినిమాలు చేస్తున్నాను అని చెప్పింది నందితా శ్వేత. ఆమె కథానాయికగా నటిస్తున్న చిత్రం బ్లఫ్‌మాస్టర్. శివలెంక కృష్ణప్రసాద్ సమర్పణలో రమేష్ పి పిట్కళ్లె నిర్మిస్తున్నారు. సత్యదేవ్ కథానాయకుడు. గోపీగణేష్ దర్శకుడు. ఈ నెల 28న విడుదలకానుంది. మంగళవారం హైదరాబాద్‌లో నందితా శ్వేత పాత్రికేయులతో ముచ్చటిస్తూ తెలుగులో నా మూడో సినిమా ఇది.

తమిళ చిత్రం సతురంగ వట్టై ఆధారంగా దర్శకుడు గోపీగణేష్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఓ కథ విని మన ఊహలకు అనుగుణంగా పాత్రలకు ప్రాణం పోయడంతో పోలిస్తే రీమేక్ సినిమాలు చేయడంలో భిన్నమైన అనుభూతి ఉంటుంది. చాలా రోజుల క్రితం తమిళ మాత ృక చూశాను. సినిమా ఒప్పుకున్న తర్వాత మాత ృకలోని పాత్రల ప్రభావం నాపై ఉండకూడదని మళ్లీ చూడలేదు. ఇందులో అవని అనే అమాయకత్వం, మంచితనం కలగలసిన అమ్మాయిగా కనిపిస్తాను. ఓ మోసగాడితో పరిచయం ఆమె జీవితాన్ని ఎలాంటి మలుపులు తిప్పిందనేది ఆకట్టుకుంటుంది.

**పదకొండు సినిమాలు చేశా**

ఈ ఏడాది తెలుగు, తమిళ భాషల్లో కలిపి పదకొండు సినిమాలు చేశాను. వాటిలో అవని పాత్ర ఛాలెంజింగ్‌గా నిలిచింది. అమాయకపు అమ్మాయి పాత్రలో పరిపూర్ణత చూపించడానికి, హావభావాల్లో వైవిధ్యత కనబరచడానికి చాలా శ్రమించాల్సి వచ్చింది. చిన్నతనం నుంచి హారర్ సినిమాలంటే చాలా ఇష్టం. హారర్ కథతో వచ్చిన ప్రతి సినిమా చూసేదాన్ని.

ఎక్కడికి పోతావు చిన్నవాడాతర్వాత హారర్ సినిమాలు చేయకూడదని అనుకున్నాను. చాలా అవకాశాలు వచ్చినా తిరస్కరించాను. నటనకు ఆస్కారమున్న ప్రధాన నాయిక పాత్ర కావడంతో ప్రేమకథా చిత్రమ్-2 సినిమాను అంగీకరించాను. నా స్వంత పేరుతో కాకుండా పాత్రల పేర్లతో ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోవాలన్నదే నా సిద్ధాంతం. ప్రస్తుతం తెలుగులో కల్కి, సెవెన్, అక్షర, ప్రేమకథా చిత్రమ్-2 చిత్రాల్లో నటిస్తున్నాను. తమిళంలో దేవి-2 తో పాటు అరవిందస్వామితో చేస్తున్న సినిమాలో పోలీస్ అధికారిగా కనిపించబోతున్నాను. అలాగే కన్నడంలో యశ్‌తో కలిసి కిరాతకలో నటిస్తున్నాను.

## స్వదేశీ పరిజ్ఞానంతో
# 45 యుద్ధ నౌకలు, జలాంతర్గముల నిర్మాణం

● దేశంలో జల రవాణా రంగాన్ని పటిష్ఠం చేసుకోవాలి ● గీతంలో నేషనల్ మేరీటైమ్ ఫౌండేషన్ ఛైర్మన్ వెల్లడి



సాగర్‌నగర్ : రక్షణ రంగంలో స్వయం సంవృద్ధి సాధించడం లక్ష్యంగా భారతదేశం 45 కు పైగా యుద్ధ నౌకలను, జలాంతర్గాములను స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించుతోందని నేషనల్ మేరీటైమ్ ఫౌండేషన్ ఛైర్మన్, నౌకాదళ మాజీ ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ ఆర్.కె.ధావన్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్, నేషనల్ మేరీటైమ్ ఫౌండేషన్ సంయుక్తంగా బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన 'సముద్ర రంగం ఆర్థిక అవకాశాలు' అనే అంశంపై ప్రధాన ప్రసంగం చేశారు. నౌకా నిర్మాణంలో భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉందని, కాలక్రమంలో ఆధిపత్యాన్ని కోల్పోయి అట్టడుగుకు చేరిందన్నారు. భారతదేశ నౌకా నిర్మాణ కేంద్రాలను, రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఓ) ల సహకారంతో భారతదేశంలో ఉత్పత్తి అయ్యే ఉక్కును ఉపయోగించుకుంటూ యుద్ధ నౌకలు, జలాంతర్గాములను దేశం సమకూర్చుకోనున్నదని ఆయన వెల్లడించారు. ముంబై తరహా ఉగ్రదాడులను పనిపట్టడానికి దేశ రాజధానిలో నెలకొల్పిన నేషనల్ కమాండ్ కంట్రోల్ కమ్యూనికేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ నెట్‌వర్క్‌తో తీర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన 46 రాడార్‌ల నుంచి అనుక్షణం సమాచారాన్ని విశ్లేషించడం జరుగుతోందని తెలిపారు. దేశ భద్రత దృష్ట్యా అండమాన్ దీవులతో పాటు లక్షదీప్‌లలో 10 చొప్పున కృత్రిమ దీవుల నిర్మాణం చురుకుగా సాగుతోందన్నారు. సముద్రాలను ఆర్థిక వనరులుగా ఉపయోగించుకోవాలంటే ఓడరేవుల సామర్థ్యాన్ని పెంచడం, సొంతంగా వాణిజ్య నౌకల నిర్మాణం, ఖనిజ వనరుల అన్వేషణ, నౌకా నిర్మాణ రంగానికి ప్రభుత్వ సబ్సిడీలు ఇవ్వడం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే దేశంలో జల రవాణా రంగాన్ని పటిష్ఠం చేసుకోవాలని సూచించారు. దేశ రక్షణ విషయంలో భారత నౌకాదళం సమర్థవంతమైన పాత్రను పోషిస్తోందని, సరిహద్దు దేశాలకు సహకరించడంతో పాటు పెరుగుతున్న చైనా పాత్రను నిశితంగా గమనిస్తోందన్నారు.

కార్యక్రమానికి గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు అధ్యక్షత వహించగా, గీతం ఇంచార్జ్ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ డైరక్టర్ డాక్టర్ బి.నళిని, నేషనల్ మేరీ టైమ్ ఫౌండేషన్ విశాఖ ఛైర్మన్ జి.పద్మజ తదితరులు పాల్గొన్నారు.



తిరుమల తిరుపతి పర్యటన నిమిత్తం విచ్చేసిన విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారిని శారదా పీఠం తిరుమల శాఖ భవనంలో దర్శించి ఆశీస్సులు అందుకున్న తెలంగాణ ఎంఎల్‌సి మాజీ హోంమంత్రి నాయిని నరసింహారెడ్డి

# కాపు కులస్తులకు సమన్యాయం చేయాలి

- కాపు సంఘ నాయకులు గాదె బాలాజీ - - పెద్ద ఎత్తున కారు, బైక్‌ల ర్యాలీలు



విశాఖపట్నం సిటీ : దివంగత కాపు నాయకులు వంగవీటి మోహన రంగ 30వ వర్ధంతి వేడుకలను విశాఖ నగరంలో ఘనంగా నిర్వహించారు. రాధా-రంగా అభిమాన మండలి ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న వంగవీటి మోహన రంగ అభిమానులు, నాయకులు ఆర్కే బీచ్ వద్ద గల శ్రీకృష్ణ దేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వంద కార్లతో, 150 బైక్‌లతో ఆర్కే బీచ్ నుంచి వాల్తేర్ క్లబ్, సిరిపురం, ఆశీల్ మెట్ట, తెలుగుతల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ మీదుగా అక్కయ్యపాలెం షాదీ ఖానా వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వంగవీటి మోహన రంగ చిత్ర పటానికి కాపు సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘన నివాలులర్పించారు.

ఈ కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు గాదె బాలాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో కాపు ప్రజలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగంలో చాలా వెనుకబడిన ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీలు కాపులను అన్ని రకాలుగా

చారులో కరివేపాకులా వాడుకుని విస్మరిస్తున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాపు కులస్తులకు సమ న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. సమిష్టి పోరాటంతోనే హక్కులను సాధించ గలమని, కాపు కులస్తులందరు ఐక్యమత్యతతో ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పొట్టి మూర్తి, భాస్కర్, అక్కరమాని విజయ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం సందర్భంగా
# కుర్రకారు బైక్ రేసింగ్‌కు కళ్ళెం వేయాలి

● 40 కి.మీ. వేగాన్ని మించి వాహనం నడపరాదు
● పోలీస్, రవాణా శాఖల అధికారులతో స్పెషల్ టీమ్‌లు

జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖ సిటీ: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కుర్రకారు నిర్వహించే బైక్ రేసింగ్‌కు కళ్లెం వేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ పోలీస్, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ఈనెల 31వ తేదీ రాత్రి ఎటువంటి బైక్ రేసింగ్ జరగకుండా, మరణాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రోడ్ సేఫ్టీ సమావేశము కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 40 కిలోమీటర్ల వేగాన్ని మించి ఎవరు వాహన డ్రైవ్ చెయ్యకుండా నియంత్రించాలన్నారు. పోలీస్, రవాణా శాఖల అధికారులతో స్పెషల్ టీమ్లను ఏర్పాటు చేసి నగర వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. రోడ్ సేఫ్టీ పై విద్యార్థి దశ నుండే అవగాహన కలిగించేందుకు అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. మధురవాడ- బోయపాలెం మధ్య ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ మధ్య ప్రాంతంలో రోడ్డు విభాగినిని నిర్మించాలని జీవీఎంసీ నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. మల్కాపురం-యారాడ రహదారిలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు సైన్ బోర్డులను స్పీడ్ బ్రేకర్‌లను ఏర్పాటు చేయాలని జీవీఎంసీ, పోలీస్ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి, ఆర్ అండ్ బి రోడ్ల ప్యాచ్ వర్క్‌లను వెంటనే పూర్తి చేయాలని, ఎక్కడ ఎటు వంటి పాట్ హోల్స్ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్ వెంకటేశ్వరరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశ అజెండా అంశాలను వివరించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై నిర్వహించిన చర్యలను వివరించారు.

రవాణా, ఆర్టీసీ, పోలీస్, జీవీఎంసీ, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే తదితర శాఖలకు చెందిన అధికారులు సమావేశం పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అబివృద్ధిపై
# అవగాహన సదస్సు

గుజరాత్‌లో పర్యటించిన జెడ్‌పిటీసీలు

స్టేట్ రూరల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో మీటింగ్



పరవాడ: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై అవగాహన సదస్సులో భాగంగా జిల్లా జడ్పీటీసీలు గుజరాత్ పర్యటించారు స్టేట్ రూరల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి మరియు వాటి స్థితిగతులను అవగాహన సదస్సులో వివరించారు.

గుజరాత్‌లో గల ఎస్ ఐ ఆర్ డి ఇనిస్టిట్యూట్‌లో జరిగిన కార్యక్రమములో ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ దిరాజ్ కకారియా మరియు సీనియర్ ఫ్యాకల్టీ నీల్ పటేల్ పలు విషయాలు వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ లాలం భవాని, జిల్లా ఉత్తమ జడ్పిటీసీ అవార్డు గ్రహీత పైలా జగన్నాథరావు మరియు ఇతర జడ్పిటిసిల బృందం పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపులు సద్వినియోగం చేసుకోండి



విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి గిరిజన ప్రాంతాలలో మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని రాష్ట్ర గిరిజన సంక్షేమ, ప్రాథమిక వైద్యశాఖ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ కార్యాలయం నుండి ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018-19 ఆర్థిక సంవత్సరంలో 3వ త్రైమాసికం ముగుస్తుం దని కేటాయించిన బడ్జెట్‌ను పూర్తిగా వినియోగించుకొనేలా మిషన్‌మోడ్‌లో పనులు పురోగతి సాధించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో గిరిజన సంక్షేమశాఖ ఇన్‌ఛార్జి సంచాలకులు రామారావు, ఒయస్డి ఆదినారాయణ, వైద్య ఆరోగ్యశాఖ లైజన్ అధికారి గణపతిరావు, పాడేరు ప్రాజెక్టు అధికారి డి.కె. బాలాజి, సీతంపేట, పార్వతిపురం, రంపచోడవరం, చింతూరు, కెఆర్ పురం, శ్రీశైలం ఐటిడిఎల అధికారులు పాల్గొన్నారు.



జననేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిప్రజా సంకల్పయాత్రలో భాగంగా శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గంలో జగనన్నను కలిసిన విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డా. పీవీ రమణమూర్తి, రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లీ.



2004లో జరిగిన సునామీ నాటి నుంచి ప్రతీ సంవత్సరం తమను గట్టెక్కించాలని కోరుతూ గంగమ్మకు పూజలు చేస్తున్న మత్స్యకార మహిళలు

## మెల్‌బోర్న్‌లో రాణించిన మయాంక్, పుజారా, కోహ్లి

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న బాక్సింగ్ డే టెస్టు తొలి రోజు ఆట ముగిసింది. రెండు వికెట్ల నష్టానికి టీమిండియా 215 పరుగులు చేసింది. ఓపెనర్ మయాంక్ అగర్వాల్ (76), పుజారా (68) అర్ధశతకాలు సాధించారు. మ్యాచ్ ఆరంభంలోనే టీమిండియా తొలి వికెట్ చేజార్చుకుంది. ఆ తర్వాత మయాంక్ - పుజారా జోడీ రెండో వికెట్‌కు 79 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పింది. మయాంక్ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన కోహ్లి (47) పుజారాతో కలిసి దూకుడుగా ఆడాడు. వీరిద్దరూ ఆటముగిసే సమయానికి 92 పరుగులు జోడించి క్రీజులో ఉన్నారు.



సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి ప్రస్తుత వంశధార వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యూనల్ ఛైర్మన్ ముకుందశర్మ, మరో ఇద్దరు సభ్యులు ట్రిబ్యూనల్ అధికారులు బుధవారం విశాఖపట్నం పోర్టును సందర్శించారు. పోర్టు డిప్యూటీ ఛైర్మన్ పిఎల్ హరనాథ్ వంశధార ట్రిబ్యూనల్ ఛైర్మన్ ముకుంద శర్మ , కమీటీ మెంబర్లు, మరియు అధికారులకు సాదర స్వాగతం పలికారు. విశాఖపట్నం పోర్టు ట్రస్టుకు సంబంధించిన కార్యకలాపాలు, పోర్టులో ఉన్న వ్యాపార అవకాశాలు ఎగుమతులు దిగుమతులు మౌలిక వసతులు , కార్గో హ్యాండ్లింగ్ బాహ్య అంతర్గత హార్బర్‌ల గురించి ట్రిబ్యూనల్ ఛైర్మన్ సభ్యులకు వివరించారు. పోర్టులో జరుగుతున్న కార్యకలాపాలు, ఎగుమతులు దిగుమతులకు సంబంధించిన అంశాలపై పోర్టు అధికారులను ట్రిబ్యూనల్ ఛైర్మన్ ప్రశంసించారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com